DATE: 17-07-2022 RNI NO : TELTEL/2021/81092

ఆదివారం 17 జూలై, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3 పేజీలు - 08

సంచిక(Issue) : 94 వెల: రూ 5/-

prajamantalu.com

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాల
ఇక విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు 5లో



వరద పరిస్థితులు ఎదుర్కోవడంలో విఫలం
ప్రజలు కష్టాల్లో ఉంటే జాతీయ రాజకీయాలపై చర్చా 5లో



## విచారణల్లో ఆలస్యం

- జైళ్లలో మగ్గుతున్న ఖైదీలు
- 80శాతం మంది విచారణ ఖైదీలే
- విచారణలో ఆలస్యమే కారణం
- సుప్రీం చీఫ్ జస్టిస్ జస్టిస్ ఎన్వి రమణ ఆవేదన

జయపుర,జూలై16: దేశంలోని ఖైదీలలో ఎక్కువ మంది విచారణ ఎదుర్కొంటున్నవారే ఉండటంపై మిగతా 2లో..

## విపక్షనేతలో స్పీకర్ ఓం బిర్లా భేటీ

- సమావేశాలు సజావుగా సాగేలా సహకరించాలని వినతి
- 'అగ్నిపథ్'పై చర్చ జరపాలని కాంగ్రెస్ డిమాండ్

**న్యూఢిల్లీ,జూలై16:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో అన్ని పార్టీల లోక్ సభ పక్ష నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సభా మర్యాదలు కాపాడాలని లోకసభా పక్ష నేతలను మిగతా 2లో..



ఎన్‌డిఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

## బెంగాల్ గవర్నర్

- జగదీప్ ధన్‌కర్‌ను ఎంపిక చేసిన బీజేపీ
- బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో నిర్ణయం



**న్యూఢిల్లీ,జూలై16:**
ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరన్న సస్పెన్స్‌కు తెరపడింది. వైస్ ప్రెసిడెంట్ క్యాండిడేట్‌గా బెంగాల్ గవర్నర్ జగదీప్ ధన్‌కర్‌ను ఎంపిక చేసింది. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సుదీర్ఘ చర్చ అనంతరం బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆయన పేరు ప్రకటించారు.



# తెలంగాణపై కక్ష

## అభివృద్ధిని అడ్డుకునే కుతంత్రాలు

- తెలంగాణకు వచ్చిన నిధులెన్నో తేల్చాలి
- ఇక్కడి నుంచి పన్నుల రూపంలో వెళ్లిందెంతో చెప్పాలి
- ఆర్థిక అంశాలను లీక్ చేస్తున్న బీజేపీ నేతలు
- అంశాలవారీగా పార్లమెంట్ వేదికగా కేంద్రాన్ని నిలదీయండి
- ఎంపిలకు సమావేశంలో సీఎం కేసీఆర్ దిశానిర్దేశం
- అనంతరం వరంగల్ పర్యటనకు వెళ్ళిన కేసీఆర్

హైదరాబాద్,జూలై16: తెలంగాణ అభివృద్ధిని కేంద్రం ఓర్వలేకపోతోందని అందుకే అడ్డుకుంటోందని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ భేటీలో చర్చించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. కేంద్రం కక్షపూరిత విధానాలపై పార్లమెంట్‌లో గళమెత్తాలని ఆదేశించారు. కేవలం 8 రాష్ట్రాలే ఎక్కువ శాతం దేశ జీడీపీ కి కంట్రిబ్యూట్ చేస్తున్నాయని, అందులో తెలంగాణ ఒకటని తెలిపారు. తెలంగాణ నుంచి 8 ఏళ్లలో కేంద్రానికి వెళ్లింది ఎంతని ప్రశ్నించారు. కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులెన్ని?.. ఈ అంశాలపై లెక్కలు తేలాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ఎన్డీఏ సర్కార్‌పై టీఆర్ఎస్ ఎంపీలు పోరుకు సిద్ధమతున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎంపీలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణకు నష్టం చేసే విధంగా కేంద్రం అవలంబిస్తున్న విధానాలపై ఉభయ సభల్లో తీవ్ర నిరసన వ్యక్తం చేయాలని ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ధాన్యాన్ని కొనకుండా రైతులను, మిల్లర్లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న తీరుపై పోరాడాలని ఎంపీలకు కేసీఆర్ సూచించారు. ఉపాధి హామీ పథకం అమల్లో ద్వంద్వ వైఖరిని నిలదీయాలని పేర్కొన్నారు. రూపాయి పతనంతోపాటు ఆర్థిక రంగంలో కేంద్రం అసంబద్ధ విధానాలపై పార్లమెంటులో నిలదీయాలని కేసీఆర్ సూచించారు. తెలంగాణను మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహించలేదని సీఎం కేసీఆర్ విమర్శించారు. నిబంధనల పేరిట ఆర్థికంగా అణచివేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్రం తమకు అయినవారికి దోచిపెట్టేందుకు రాష్ట్రాలమీద ఒత్తిడి తేవడంపై సీఎం కేసీఆర్ మండిపడ్డారు. దీనిపై కేంద్రాన్ని నిలదీయాలని ఎంపీలకు సూచించారు. తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచీ ప్రతిసారీ నీతి ఆయోగ్ మిగతా 2లో..

## యధాతథంగా ఎంసెట్

- 18నుంచి ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు
- స్పష్టం చేసిన ఎంసెట్ కన్వీనర్

**హైదరాబాద్,జూలై16:** ఈ నెల 18 నుంచి టీఎస్ ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు యధాతథంగా జరుగుతాయని ఎంసెట్ కన్వీనర్ స్పష్టం చేశారు. 18, 19, 20 తేదీల్లో రెండు సెషన్లలో పరీక్షలు


## నేడు సికింద్రాబాద్ బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



హైదరాబాద్,జూలై16: లష్కర్ బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. ఈనెల 17న బోనాలు, 18న రంగం నిర్వహించనున్నారు. కొవిడ్ తగ్గుముఖం పట్టడంతో మిగతా 2లో..


## ప్రజానాడి




గోదారి

# తగ్గుముఖం

- భద్రాచలం వద్ద క్రమంగా తగ్గుతున్న గోదావరి
- ఎగువ నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం
- 69.4 అడుగులకు చేరిన నీటిమట్టం
- నదిలో ప్రవహిస్తున్న23.40 లక్షల క్యూసెక్కుల వరద



- భారీ వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ
- వరద ఉరకలేస్తున్న కృష్ణమ్మ
- కాళేశ్వరం ప్రాజెక్టుకు తగ్గిన వరద ప్రవాహం
- హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం
- రాష్ట్రంలో మరో 2 రోజులు భారీ వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ

**హైదరాబాద్,జూలై16:**
మహోగ్రరూపం దాల్చిన గోదావరిక్రమంగా శాంతిస్తోంది. భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరికి ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. శుక్రవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద 70.10 అడుగులకు చేరిన నీటిమట్టం శనివారం సాయంత్రానికి 69.4 అడుగుల వద్ద నమోదైంది. నదిలో 23.40 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. అయినప్పటికీ అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. కాగా.. గోదావరి వరదల నేపథ్యంలో తీర ప్రాంత గ్రామాల్లోని పంటలు దెబ్బతిన్నాయి. వందల గ్రామాల్లో కరెంటు స్తంభాలు నేలకూలాయి. రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. ప్రజా, రవాణా, సమాచార వ్యవస్థలకు మిగతా 5లో..

వరద బీభత్సంపై సీఎం కేసీఆర్

# ఏరియల్ సర్వే

- నేడు గోదావరి తీర ప్రాంతాల్లో పరిశీలన
- ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- వరద పరిస్థితులపై వరంగల్‌లో సీఎం కేసీఆర్ సమీక్ష
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్న గవర్నర్

ఇరువురి పర్యటనతో సంతరించుకున్న ప్రాధానత



**హైదరాబాద్,జూలై16:** తెలంగాణను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. గోదావరి పరివాహక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వేలాది ఎకరాల పంట మిగతా 5లో..

పార్లమెంటులో పదాల నిషేధంపై

# కేటీఆర్ ఆగ్రహం

- వారిది నియంతృత్వ ధోరణి అంటూ విమర్శలు
- ఆందోలన్ జీవి అని పిలవడం మంచిదా?
- రైతులను ఉగ్రవాదులు అని అవమానించడం సరైందేనా?

కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,జూలై16:**
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. మొన్నటివరకూ ప్రజల వేషధారణ, భాషలపై నియంతృత్వ ధోరణి ప్రదర్శించిన బీజేపీ సర్కారు.. నిన్నటికి నిన్న పార్లమెంట్‌లో వాడకూడదంటూ కొన్ని పదాలను నిషేధిత జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై కేటీఆర్ మండిపడుతూ మిగతా 2లో..



## విచారణల్లో ఆలస్యం

మొదటిపేజీ తరువాయి..

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆందోళన వ్యక్తం చేశారు. విచారణ ఈ ప్రక్రియ ఎందుకు ఇంత ఆలస్యంగా జరుగుతోందనే విషయంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. మరోవైపు, కోర్టుల్లో వాదనల కోసం స్థానిక భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలని న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు పిలుపునిచ్చారు. నేర న్యాయవ్యవస్థలో సమర్థతను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. దేశంలోని వివిధ జైళ్లలో 6.10 లక్షల మంది ఖైదీలు ఉన్నారని.. అందులో 80 శాతం మంది కేసుల విచారణ ఎదుర్కొంటున్నారని తెలిపారు. జైపూర్‌లో నిర్వహించిన ఆల్ఇండియా లీగల్ సర్వీసెస్ అథారిటీ 18వ సదస్సు ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. 'క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లో న్యాయ ప్రక్రియే శిక్షగా మారిపోయింది. అసంబద్ధంగా అరెస్టులు చేయడం నుంచి.. బెయిల్ పొందడంలో ఇబ్బందుల వరకు.. సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియ విచారణలో ఖైదీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టిసారించాల్సి ఉంది. నేర న్యాయవ్యవస్థలో పాలనపరమైన సమర్థతను పెంచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం' అని జస్టిస్ రమణ పేర్కొన్నారు. అయితే, నేర న్యాయ వ్యవస్థ సమర్థత పెంచేందుకు రూపొందించే కార్యాచరణ.. విచారణ ఎదుర్కొంటున్న ఖైదీలను ముందస్తుగా విడుదల చేసే లక్ష్యంతో ఉండకూడదని జస్టిస్ రమణ వ్యాఖ్యానించారు. 'విచారణ పూర్తికాకుండానే పెద్ద సంఖ్యలో ఖైదీలు జైళ్లలో ఉంటున్నారు. ఎందుకు ఈ ప్రక్రియ ఇంత ఆలస్యంగా జరుగుతోందనే విషయంపైనే ప్రధానంగా దృష్టిపెట్టాలి' అని చెప్పారు.'మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి'ల్గ÷కోర్టులు, కిందిస్థాయి కోర్టుల్లో వాదనలు స్థానిక భాషల్లో జరిగేలా చూడాలని న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు పిలుపునిచ్చారు. మాతృభాషలు ఆంగ్లానికి తక్కువ అని పరిగణించకూడదని స్పష్టం చేశారు. 'సుప్రీంకోర్టులో వాదనలు ఆంగ్లంలో జరిగినా.. హైకోర్టులు, కింది స్థాయి కోర్టుల్లో ప్రాంతీయ, స్థానిక భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆంగ్లంలో అనర్గలంగా వాదించలేని న్యాయవాదులు ఉన్నారు. వారికి తమ సొంత భాషలో మెరుగ్గా వాదించగలిగే సామర్థ్యం ఉంది. ఇంగ్లిష్ బాగా మాట్లాడితే ఎక్కువ గౌరవం, ఎక్కువ ఫీజు వస్తుందనే వాదనకు నేను వ్యతిరేకం. మాతృభాషతో మమేకమై మనం పెరిగాం. ఆంగ్ల భాషతో పోలిస్తే మాతృభాష తక్కువ అని ఎప్పుడూ అనుకోవద్దు' అని రిజిజు పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వానికి, న్యాయవ్యవస్థకు మధ్య సమన్వయం ఉండాలని రిజిజు ఆకాంక్షించారు. తద్వారా ప్రజలకు న్యాయం అందించాలన్న లక్ష్యం ఆలస్యం కాదని అన్నారు.

## విపక్షనేతలతో స్పీకర్ ఓం బిర్లా భేటీ




మొదటిపేజీ తరువాయి..

స్పీకర్ ఓం బిర్లా కోరారు. సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లను స్పీకర్ నేతలకు వివరించారు. స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, బీజేపీ ఎంపీ అర్జున్ రామ్ మేఘ్వాల్, వైఎస్సార్సీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, ఆర్ఎల్‌జేపీ ఎంపీ పశుపతి కుమార్ పరాస్, ఇతర పార్టీ ఎంపీలు హాజరయ్యారు. అయితే తెరాస మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని.. ఆమోదం కోసం 24 బిల్లులు ఉన్నాయని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. వర్షాకాల సమావేశాల తొలిరోజు రాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ జరగనుంది. పెండింగ్‌లో ఉన్న కొన్ని బిల్లుల్లో ఇండియన్ అంటార్కిటికా బిల్లు-2022 కూడా ఉంది. బిల్లు లోక్‌సభలో పెండింగ్‌లో ఉంది. అంతరాష్ట్ర నదీ జలాల వివాదాల (సవరణ) బిల్లు-2019 లోక్‌సభలో ఆమోదించబడింది. రాబోయే సెషన్‌లో రాజ్యసభలో దీనిని ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సామూహిక విధ్వంసం యొక్క ఆయుధాలు, వాటి పంపిణీ వ్యవస్థల (చట్టవిరుద్ధమైన కార్యకలాపాల నిషేధం) సవరణ బిల్లు-2022 లోక్‌సభలో ఆమోదించబడింది. ఇంకా రాజ్యసభ ఆమోదించలేదు. వన్యప్రాణుల (రక్షణ) సవరణ బిల్లు-2021 లోక్‌సభలో పెండింగ్‌లో ఉంది. సముద్రపు పైరసీ నిరోధక బిల్లు-2019, జాతీయ డోపింగ్ నిరోధక బిల్లు-2021 కూడా లోక్‌సభలో పెండింగ్‌లో ఉన్నాయి. వర్షాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌లో కొత్తగా ప్రవేశపెట్టబోయే కొత్త బిల్లుల్లో సెంట్రల్ యూనివర్సిటీల సవరణ బిల్లు-2022 కూడా ఉన్నాయి. కుటుంబ న్యాయస్థానాల (సవరణ) బిల్లు-2022ను కూడా ప్రవేశపెట్టనున్నారు. వీటితో పాటు మరికొన్ని బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. వర్షాకాల సమావేశాలు జులై 18న ప్రారంభమై.. ఆగస్టు 12న ముగుస్తాయని ఓం బిర్లా తెలిపారు. త్రివిధ దళాల నియామకాల కోసం కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అగ్నిపథ్' పథకంపై వర్షాకాల సమావేశాల్లో చర్చ జరపాలని డిమాండ్ చేశామని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగం, రైతుల సమస్యలపై కూడా చర్చించాలని డిమాండ్ చేసినట్లు ఆయన చెప్పారు. సభలో సమస్యలను లేవనెత్తడానికి ప్రతిపక్షానికి తగినంత సమయం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. మరోవైపు ఆదివారం సాయంత్రం రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు అన్ని పక్షాల నేతలతో వెంకయ్య నాయుడు భేటీ కానున్నారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరనున్నారు.

## పార్లమెంటులో పదాల నిషేధంపై
# కేటీఆర్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఎన్‌పీఏ(నాన్ పర్ఫార్మింగ్ అసెట్) గవర్నమెంట్ పార్లమెంట్ లాంగ్వేజ్ ఇదే అని కేటీఆర్ కొన్నింటిని ఉదహరిస్తూ ట్వీట్ చేశారు. ఆందోళనకారులను ఆందోళన్ జీవి అని ప్రధాని పిలవడం వారి పార్లమెంట్ భాష అని కేటీఆర్ పేర్కొన్నారు. ఓ మంత్రి వ్యాఖ్యానించిన గోలీమారో సాలోం కో అనే వ్యాఖ్యం, 80-20 అని యూపీ సీఎం వ్యాఖ్యానించడం, మహాత్మాగాంధీని కించపరిచిన బీజేపీ ఎంపీ తీరు, ఆందోళన చేస్తున్న రైతులను అవమానపరుస్తూ.. వారిని టెర్రరిస్టులు అని సంబోధించడం.. వారి పార్లమెంట్ భాష అని కేటీఆర్ విమర్శిస్తూ ట్వీట్ చేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లోక్ సభ, రాజ్యసభలో ఎంపీలు కొన్ని పదాలను వాడకూడదని లోక్ సభ సెక్రటేరియట్ ఒక



బుక్‌లెట్‌ను ఇటీవలే విడుదల చేశారు. ఇకపై 'జుమ్లాజీవి', 'కొవిడ్ స్ప్రెడర్', 'స్నూప్‌గేట్', వంటి ఇంగ్లీష్ పదాలను పార్లమెంట్‌లో వాడటం నిషిద్ధం. దీంతోపాటు అవినీతి పరుడు, అసమర్థుడు, నాటకం, నటన, సిగ్గులేదు, ధోకేబాజ్ వంటి పదాలను అన్ పార్లమెంటరీ పదాలుగా గుర్తించింది. వాటిని ఉభయ సభల్లో సభ్యులు వాడటానికి వీలులేదు. వీటితో పాటు చంచా, చంచాగిరి, అసత్య, అహంకార్, గూన్స్, అప్‌మాన్, కాలా బజారీ, దలాల్, దాదాగిరీ, బేచారా, బాబ్‌కట్, లాలీపాప్, విశ్వాస్‌ఘాత్, బేష్రీ సర్కారు, జుమ్లాజీవీ, శకుని, వంటి హిందీ పదాలు కూడా బుక్‌లెట్‌లో చోటు చేసుకున్నాయి. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేశామన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రధాని మోదీ లక్ష్యానికి అనుగుణంగా దేశంలోని ఎంతో మంది రైతుల ఆదాయం రెట్టింపైందని కేంద్ర వ్యవసాయ శాఖ తన అధికారిక ట్విటర్‌లో పోస్ట్ పెట్టింది. దీనిపై స్పందించిన మంత్రి కేటీఆర్.. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది నిజమైతే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను దేశ ప్రజల ముందు పెట్టాలని ప్రధానిని కేటీఆర్ డిమాండ్ చేశారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశ వ్యవసాయ రంగాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఏ పథకాలు అమలు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్ని లక్షల మంది రైతుల ఆదాయం రెట్టింపైందో వివరాలను బహిర్గతం చేయాలని మంత్రి కోరారు. ఏ రాష్ట్రానికి చెందిన రైతులకు లాభాల పంట పండి ఆదాయం డబుల్ అయిందో చెప్పాలన్నారు. మరోవైపు రైతుల ఆదాయానికి సంబంధించి కేంద్ర వ్యవసాయ శాఖ పెట్టిన పోస్టర్లో ఉన్న రైతు ఓ మోడల్ అని నెటిజన్లు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వంపై తెలంగాణ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ నెల 18 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ లో వాడే పదాల్లోని కొన్నింటిని లోక్ సభ నిషేధించింది. వాటిపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. ఇదా.. మీ భాష? అంటూ కొన్ని వ్యాఖ్యలను చెప్తూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నిరసనకారులను ఆందోలన్ జీవి అని పిలవడం మంచిదా? యూపీ సీఎం చేసిన '80-20' ఓకేనా? మహాత్మా గాంధీని బీజేపీ ఎంపీ కించపరిచిన తీరు బాగానే ఉందా? రైతు నిరసనకారులను ఉగ్రవాదులు అని అవమానించడం సరైందేనా..?'గోలీ మారో..' అంటూ ఓ మంత్రి వ్యాఖ్యలు చేయడం.." ఇవన్నీ సరైనవా..? అని కొన్ని వాక్యాలను ఉదాహరిస్తూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. లోక్ సభ నిషేధిత పదాల జాబితాలో సిగ్గులేదు, ధోకేబాజ్, అసమర్థుడు, నాటకం, నటన, అవినీతి పరుదులాంటి మరిన్ని పదాలను జత చేసింది. కరప్ట్, కవర్డ్, హూలిగనిజం, బ్లడీ, బీట్రేడ్, అషేమ్డ్, హిపోక్రసీ, మిస్‌లీడ్, లై, క్రొకొడైల్ టియర్స్, బ్లడ్‌షెడ్, డాంకీ, డ్రామా, అప్‌మాన్, కాలా బజారీ, చంచా, చంచాగిరి, అబ్యూస్డ్, చీటెడ్, క్రిమినల్, గూన్స్, దలాల్, దాదాగిరీ, లాలీపాప్, వినాశ్ పురుష్, ఖలిస్తానీ, బేష్రీ సర్కారు, బాబ్‌కట్, జుమ్లాజీవీ, శకుని, విశ్వాస్‌ఘాత్, సంవేదన్‌హీన్, ఐవాష్, అన్‌ట్రూ, కోవిడ్ స్ప్రెడర్, గిర్గిట్, బేచారా, అసత్య, అహంకార్ వంటి ఇంగ్లీషు పదాలను నిషేధిత పదాల జాబితాలో చేర్చారు. నిషేధిత జాబితాలో ఉన్న పదాలను ఉపయోగిస్తే వాటిని రికార్డుల నుంచి తొలగిస్తారని అన్నారు.

## నేడు సికింద్రాబాద్
# బోనాలు

మొదటిపేజీ తరువాయి..

రెండేళ్ల తర్వాత జాతర జరగనుండడంతో రెట్టింపు సంఖ్యలో భక్తులు రావచ్చని అంచనా వేస్తున్నారు. మంత్రి తలసాని పర్యవేక్షణలో బోనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్గగ్గరుండి ఏర్పాట్లను పరశీలించారు. శుక్రవారం ఆయన కటుఉంబ సభ్యులతో కలసి బంగారు బోనం సమర్పించాలరు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ముందస్తు బోనాల్లో భాగంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి ఒడిబియ్యం, సాక సమర్పించారు. స్టెప్పులేసిన మంత్రి ఉజ్జయినీ మహంకాళి ఆలయానికి రెండుచోట్ల కొత్త ముఖద్వారాలను ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం మంత్రి తలసాని రూ. 58 లక్షల సొంత నిధులను వెచ్చించారు. ఈ ముఖ ద్వారాల ప్రారంభోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి ఆటపాటలకు తనదైన శైలిలో మంత్రి స్టెప్పులేశారు. ట్రాఫిక్ మళ్లింపు బోనాల జాతరను పురస్కరించకొని సికింద్రాబాద్‌లో ఈనెల 17వ తేదీ తెల్లవారు జామున 4 గంటల నుంచి 18వ తేదీ రాత్రి జాతర ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.



# తెలంగాణపై కక్ష

మొదటిపేజీ తరువాయి..

ప్రశంసిస్తోందని, అత్యుత్తమ ప్రగతిని సాధిస్తున్న రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహించాలని పలుమార్లు నీతి ఆయోగ్ వంటి సంస్థలను చేసిన సిఫారసులను ఉద్దేశపూర్వకంగా బుట్ట దాఖలు చేసిందని, దీనిపై కూడా నిలదీయాలని సీఎం అన్నారు. దేశంలో ఏ మూలన అభివృద్ధి సాధిస్తున్నా అది దేశ జీడీపీకే సమకూరుతుందన్నారు. దేశంలో కేవలం 8 రాష్ట్రాలే ఎక్కువ శాతం దేశ జీడీపీకి కంట్రిబ్యూట్ చేస్తున్నాయని, అందులో తెలంగాణ కూడా ఒకటని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ నుంచి 8 ఏళ్లల్లో కేంద్రానికి పోయింది ఎంత? కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులెన్ని? అనే లెక్కలు పరిశీలిస్తే సామాన్యులకు కూడా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయం ఏమిటో అర్థమవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఆదాయ పన్ను సహా, వ్యాపార, వాణిజ్య, జీఎస్టీ తదితర పన్నుల రూపంలో తెలంగాణ నుంచి కేంద్రానికి అందుతున్న 3 లక్షల 65 వేల 737 కోట్లు రూపాయలు కాగా, కేంద్రం నుంచి తెలంగాణకు అందుతున్నవి కేవలం 1 లక్ష 96 వేల 449 కోట్లు మాత్రమేనని, ఇదే విషయంపై కేంద్రాన్ని నిలదీయాలని సీఎం కేసీఆర్ ఎంపీలకు వివరించారు. ఇందులో అన్ని రాష్ట్రాలకు వచ్చినట్లుగానే రాజ్యాంగ బద్ధంగా తెలంగాణకు కేంద్రం నుంచి వస్తున్న నిధుల్లో సెంట్రల్ డెవల్యూషన్ పద్దు కింద వచ్చినవి రూ.1,17,797 కోట్లు అని చెప్పారు. దీనిని బట్టి చూస్తే కేంద్రం తెలంగాణకు అందిస్తున్న ప్రోత్సాహం ఏపాటిదో తెలుస్తోందన్నారు. ఏటా ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ ను కేంద్రం ప్రకటిస్తుందని, ఆ తర్వాతే రాష్ట్రాలు కేంద్రం ప్రకటనపై ఆధారపడి వారి వారి బడ్జెట్లను రూపొందించుకుంటాయని, ఈ నేపథ్యంలో తెలంగాణ ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ రూ.53,000 కోట్లు అని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తర్వాత మాట మార్చడం ఏంటని ప్రశ్నించారు. పార్లమెంట్ ఉభయ సభల్లో బీజేపీని నిలదీసేందుకు అవసరమైన అన్నిరకాల ప్రజాస్వామిక పద్ధతులను అనుసరించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు ఎఫ్.ఆర్.బి.ఎం నిబంధనలు కేంద్రానికి ఒకమాదిరి, రాష్ట్రాలకు మరోమాదిరి ఉండటం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని సీఎం అన్నారు. రాష్ట్రాల జీ.ఎస్.డి.పి.లో ఎఫ్.ఆర్.బి.ఎం పరిధిని 3శాతంగా పరిమితి విధించి, కేంద్రం మాత్రం 6.4శాతంగా నిబంధనలు సడలించడం ఎక్కడి న్యాయమన్నారు. ఎఫ్.ఆర్.బి.ఎం చట్టం వచ్చిన 19 ఏండ్ల కాలంలో కేవలం ఒక్క ఏడాది తప్పితే మిగిలిన 18 ఏండ్లలో ఒక్కనాడు కూడా కేంద్రంలోని ప్రభుత్వాలు ఎఫ్.ఆర్.బి.ఎం నిబంధనలు పాటించలేదనే సంగతిని పార్లమెంటు దృష్టికి తేవాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రారంభమైన కాలం నుంచి ఈ విధానం మరింత లోపభూయిష్టంగా మారి, ప్రతి ఏటా ఎఫ్.ఆర్.బి.ఎం పరిమితులను తనకుతానే సడలించుకుంటూ తన ఇష్టారాజ్యంగా అప్పులు తెస్తూ, దేశాన్ని దివాళా తీస్తున్నదని సీఎం అన్నారు. ఎఫ్.ఆర్.బి.ఎం సవరణల పేరుతో కేంద్రం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని ముఖ్యమంత్రి ఆరోపించారు. దేశాన్ని దివాళా తీసే దిశగా.. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అత్యంత దారుణంగా విఫలమైందని సీఎం దుయ్యబట్టారు. ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలకు ప్రోత్సాహకాలందిస్తూ, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న నరేంద్ర మోడీ అత్యంత అనర్హుడైన ప్రధానిగా సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు. స్వార్థపూరిత రాజకీయాల కోసం రాష్ట్రాలను, దేశ ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, అన్నిరకాలుగా పీడిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాలకు హక్కుగా అందాల్సిన పన్నుల వాటాను సెస్సుల రూపంలో దొంగిలించి, బ్యాంకులకు వేలాది కోట్లు ఎగ్గొట్టిన కార్పొరేట్ శక్తుల పట్ల మౌనం వహించడం వంటి దుర్మార్గాలను ఉపేక్షించేది లేదని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ రైతులు పండిస్తున్న ధాన్యాన్ని కొనకుండా కేంద్రం అనుసరిస్తున్న దుర్మార్గ వ్యవహారంపై ఎంపీలతో సీఎం కేసీఆర్ చర్చించారు. వడ్లు పండించమని ఒకసారి, వద్దని మరోసారి, కొంటామని ఒకసారి, కొనడం లేదని మరోసారి, అటు ఢిల్లీ బీజేపీ, ఇటు గల్లీ బీజేపీ నేతలు ద్వంద్వ వైఖరిని అవలంబించడం దుర్మార్గమని మండిపడ్డారు. రైతులను, మిల్లర్లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్ర ఇబ్బందులకు, అయోమయానికి గురిచేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ గోల్ మాల్, రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎంపీలకు, సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు తెలంగాణ అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని (నరేగా) అమలు చేస్తోందని ప్రశంసించిన కేంద్రం నేడు మాట మార్చి కుట్రపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్రం పశ్చిమ బెంగాల్ లో నరేగా పథకాన్ని రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసిందని, తెలంగాణాలో కూడా ఇలాగే నరేగాను రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రగతి బాటలో నడవాల్సిన యువత మెదళ్లను కలుషితం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ విదేశీ మారక నిల్వలు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో డాలర్ విలువ 100 రూపాయలకు చేరుకునే పరిస్థితులు దాపురించాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారని, అవేమీ పట్టని మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రముఖ విదేశీ కంపెనీలు దేశాన్ని విడిచి ఎందుకు వెళుతున్నాయో ప్రధాని సమాధానం చెప్పాలని సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారు. పరమత సహనం, శాంతి, సౌభ్రాతృత్వం ఫరిఢవిల్లాల్సిన దేశంలో అశాంతి ప్రబలే సూచనలు దాపురించాయి. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలు సమాఖ్య



స్ఫూర్తికి, లౌకికవాదానికి గొడ్డలిపెట్టుగా మారుతున్నాయి. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న బీజేపీ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ పార్లమెంటు వేదికగా దేశ ప్రజల ఆకాంక్షలను చాటేలా గళం విప్పాలి. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి, పాలనలో పూర్తిగా విఫలమైన బీజేపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందనే విషయాన్ని పార్లమెంటు సాక్షిగా గుర్తు చేయాలి. కేవలం 30 శాతం పైచిలుకు ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన సంగతి మరువద్దని, మిగిలిన 70శాతం మంది దేశ ప్రజానీకం బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేయాలి. ప్రజా వ్యతిరేకత ఉద్ధృతమైతే పార్లమెంటు మూకుమ్మడిగా రాజీనామా చేసిన సందర్భాలూ ఉన్నాయి. అదే పరిస్థితిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన పలు అంశాలకు చెందిన డిమాండ్లతోపాటు, ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై ఉభయ సభల్లో కేంద్రాన్ని నిలదీయాలి. ఈ జాప్యానికి బీజేపీని దోషిగా నిలబెట్టాలి. సమావేశం అనంతరం సీఎం కేసీఆర్ వరంగల్‌కు బయలుదేరి వెళ్లారు. వరదల నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతంలో ఆదివారం సీఎం ఏరియల్ సర్వే చేపట్టనున్నారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రి హరీశ్‌రావు, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీఎస్ సోమేశ్‌కుమార్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్య తదితర శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు.

## శాంతించు గోదారమ్మ తల్లీ

**శాంతి పూజలు చేసిన మంత్రి పువ్వాడ**
**క్రమంగా తగ్గుతున్న గోదావరి ఉధృతి**
**వరదలపై మంత్రి పువ్వాడ ఉన్నత స్థాయి సమీక్ష**

భద్రాచలం,జూలై16: ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రూపం దాల్చింది. దీంతో రాములవారి పాదాల చెంత 70 అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్నది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో గోదావరి వరద తగ్గాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్రగోదావరి శాంతించాలని నది స్నానఘట్టాల వద్ద వేదపండితులు, అర్చకులు, ఆలయ అధికారులతో కలిసి గోదారమ్మకు హారతులు ఇచ్చారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం కొద్దిగా తగ్గింది. ఉదయం వరకు 71.20 అడుగులగా ఉన్న నీటిమట్టం ఉదయం 8 గంటలకు 90.70కు చేరింది. వరద ఉధృతి తగ్గడంతో ఎగువన ఉన్న ప్రాజెక్టుల గేట్లను అధికారులు మూసివేస్తున్నారు. దీంతో భద్రాచలానికి క్రమంగా నీటిప్రవాహం నెమ్మదిస్తున్నది. భద్రాచలంలో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. అయితే శుక్రవారంతో పోలిస్తే.. గోదావరి వరద కాస్త తగ్గుతోంది. గంటగంటకూ వరద ఉధృతి తగ్గుతుండటంతో.. ప్రస్తుతం 71.90 అడుగులకు చేరింది. వరద బాధితుల కోసం జిల్లాకు 10 ఎన్డీఆర్ఎఫ్, 5 ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్స్ ను తరలించారు. 95 ముంపు బాధిత గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొత్తం 77 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 20 వేల 922 మందిని.. సెంటర్లకు తరలించారు. భద్రాచలం టౌన్ తో పాటు చుట్ట పక్కల ప్రాంతాలు, ముంపు ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. భద్రాచలం దగ్గర 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా గోదావరి



నీటిమట్టం పెరిగిందని స్థానికులు తెలిపారు. వరద కంటిన్యూ అవుతుండడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.
లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని హెచ్చరించారు అధికారులు. భద్రాచలం నుంచి వెళ్లే అన్ని మార్గాలనూ గోదావరి చుట్టుముట్టింది. వరద ప్రభావంతో చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం, బూర్గంపాడు, మణుగూరు, పినపాక మండలాల్లో వందకు పైగా గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. భద్రాచలం, బూర్గంపాడు మండలాల మధ్యనున్న బ్రిడ్జ్ పై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. గోదావరి వరదలపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలు, వరద ప్రాంతంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశానికి ప్రత్యేక అధికారులు రజత్ కుమార్, సింగరేణి సీఎండీ శ్రీధర్, పంచాయతీ రాజ్ కమిషనర్ హనుమంత్ రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా వైద్య ఆరోగ్య, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, నిత్యావసరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సహాయక చర్యలను కొనసాగించాలన్నారు.
పరిస్థితులు తీవ్రంగా ఉండడంతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించాలన్నారు. లైఫ్ జాకెట్లతో పాటు ఇతర రక్షణ సామాగ్రిని భద్రాచలంకు అదనంగా తరలించాలన్నారు సీఎం కేసీఆర్.

## రాష్ట్రపతి ఎన్నిక రెండు సిద్ధాంతాల మధ్య పోటీ

**ఆత్మప్రబోధానుసారం ఓటేయండి**
**రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా వినతి**
**సిన్హా ఖాతాలో ఆప్ ఓటు**
**మద్దతు ప్రకటించిన ఆమ్ ఆద్మీ పార్టీ**

న్యూఢిల్లీ,జూలై16: ఈనెల 18న జరగబోయే రాష్ట్రపతి ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ కాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీ అని విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలు, విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. మనస్సాక్షి ప్రకారం ఓటు వేయాలని ఎంపీలు, ఎమ్మెల్యేలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈనెల 18న రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ఉంటుంది. ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌పదవీకాలం జులై 24తో ముగియనుంది. రాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఓటు హక్కు ఉంటుంది. ఎంపీలు పార్లమెంటులో, ఎమ్మెల్యేలు తమ రాష్ట్రాల అసెంబ్లీల్లో ఓటు వేయవచ్చని, అయితే ఎంపీలు కనీసం 10 రోజులు ముందుగా సమాచారం ఇచ్చి దేశంలో మరెక్కడైనా అసెంబ్లీలోనైనా ఓటు హక్కు వినియోగించు కోవచ్చని భారత చీఫ్ఎలక్షన్ కమిషనర్‌రాజీవ్ కుమార్ చెప్పారు. రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో దేశంలోని అన్ని రాష్ట్రాల శాసన సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, ఢిల్లీ, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభ్యులకు ఓటు హక్కు ఉంటుంది. పార్లమెంటు, ఆయా రాష్ట్రాల శాసనసభల్లో పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ అనంతరం అన్ని బ్యాలెట్ బాక్సులను పార్లమెంటుకు తరలించాల్సి ఉంటుంది. అక్కడే 21వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి ఎన్నికల ఎలక్టోరల్ కాలేజీలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, అన్ని రాష్ట్రాల ఎమ్మెల్యేలు.. మొత్తం 4,809 మంది ఓటర్లు ఉంటారు. వీరిలో ఎంపీలు 776 మంది,ఎమ్మెల్యేల సంఖ్య 4,033. ఇటు ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థిగా ద్రౌపది ముర్ము బరిలో ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్రపతి ఎన్నికలకు మరో రెండు రోజులే మిగిలి ఉండడంతో.. మద్దతు విషయంలో పార్టీలన్నీ ఒక స్పష్టతకు వచ్చేస్తున్నాయి. దేశంలో కాంగ్రెసేతర, బీజేపీయేతర పార్టీగా రెండు రాష్ట్రాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రెండు రాష్ట్రాల్లో కలిపి పది రాజ్యసభ ఎంపీలను కలిగి ఉంది. ఈ తరుణంలో ఆప్ మద్దతు ఎవరికనే దానిపై ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే.. ఆమ్ ఆద్మీ పార్టీ తమ మద్దతు విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకే అని ప్రకటించింది. ఈ మేరకు ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ శనివారం ఒక స్పష్టమైన ప్రకటన చేశారు. ఎన్డీయే అభ్యర్థి ద్రౌపది ముర్ము అంటే మా సభ్యులందరికీ ఒక గౌరవం ఉంది. కానీ, మా మద్దతు మాత్రం యశ్వంత్ సిన్హాకే అని.. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అధ్యక్షతన జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ భేటీ తర్వాత సంజయ్ సింగ్ ప్రకటించారు.

## మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన పూర్ణచంద్రా చార్యులు

**జగిత్యాల జూలై 16 (ప్రజామంటలు ):** జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడ వాస్తవ్యుడు



తుమ్మనపల్లి పుర్ణచంద్రాచార్యులు వాస్తు-జ్యోతిష రంగంలో ఎంపికఅయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మెన్ పోలోజి రాజకుమార్ తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభ చాటుకుంటున్న వారిని గుర్తించి పురస్కారం అందచేయడం జరుగుతుంది అన్నారు. 2022 సం.కు మహా నంది జాతీయ పురస్కారానికి గాను జగిత్యాల జిల్లా నుండి తుమ్మనపల్లి పుర్ణచంద్రాచార్యులు వాస్తు-జ్యోతిషరత్న పురస్కారం ప్రదానోత్సవం కార్యక్రమానికి చెన్నమనేని రమేష్ బాబు ఎమ్మెల్యే వేములవాడ, న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి జెడ్పి చైర్ పర్సన్ రాజన్న సిరిసిల్ల, డా. వెంపటి శ్రావణి ప్రపంచ నృత్య దర్శకురాలు, గిన్నీస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత సభ్యుల చేతుల మీదుగా ఈ నెల 17న ఆదివారం దక్షిణ కాశీ వేములవాడ లోని హరి హర ఫంక్షన్ హాల్లో అందజేయనున్నట్లు సమాచారం తెలిపారు.

## భారీ వాహనాలతో రోడ్లు ధ్వంసం

**ధర్నా చేసిన పంగిడిపల్లి గ్రామస్థులు**

**హన్మకొండ జూలై 17 (ప్రజా మంటలు):** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం



పంగిడిపల్లి గ్రామస్థులు శనివారం హెచ్పి గ్యాస్ ప్లాంటు ముందు ధర్నా చేశారు. గ్రామంలోని గ్యాస్ ప్లాంట్ వద్దకు వచ్చి వెళ్లే వాహనాలతో గ్రామంలోని ప్రధాన రోడ్లన్ని ధ్వంసం అవుతున్నాయని అన్నారు. గుంతలు పడిన రోడ్లపై ప్రయాణం నరకంగా మారిందని ఆందోళన చేశారు. పోలీసులు చేరుకుని తగిన చర్యలు తీసుకుంటామని సర్ది చెప్పడంతో ధర్నా విరమింపజేశారు.

## కార్యకర్తకు అండగా మంత్రి ద్వారా ఎమ్మెల్యే సహాయం

**హుస్నాబాద్ జూలై 16 (ప్రజామంటలు):** అయినవాళ్లకు కాస్త ఆలస్యం అవుతుందేమోగానీ.. తన కార్యకర్తలకు ఆపదొస్తే మాత్రం క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా ఆదుకునే వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్. ఆ ఔదార్యాన్ని మరోసారి నిలబెట్టుకున్నారు ఎమ్మెల్యే సతీష్ కుమార్. కోహెడ మండలం, చెంచల్





చెర్వు పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త వజ్జపల్లి శ్రీనివాస్ కు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించుకోవడానికి వైద్యానికి రూ. 10 లక్షల రూపాయలు అవసరం పడగా, తక్షణమే స్పందించిన సతీష్ కుమార్. తక్షణ సహాయం కింద మంత్రి హరీశ్ రావుతో మాట్లాడి రూ.5 లక్షల ఎల్ఓసి అలాగే రూ. 5 లక్షలను ఆరోగ్యశ్రీ ద్వారా మంజూరు చేయించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్, మంత్రి హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి రుణపడి ఉంటామని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అన్నారు.

## వరద బాధితులకు సహాయం చేసిన వారందరికి కృతజ్ఞతలు

**మున్సిపల్ చైర్ పర్సన్, సంగి సత్తెమ్మ**

**ధర్మపురి జూలై 16 (ప్రజామంటలు):** భారీగా కురిసిన వర్షాలకు గోదావరి నది



వరద ప్రాంతంలో పర్యటించి ఎప్పటికప్పుడు అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేసి అన్ని విధాలుగా అదుకున్నా మంత్రి కొప్పుల ఈశ్వర్, సామాజిక సేవలో ఎప్పుడు ముందుడే ధర్మపురి యువతకు, తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించిన అన్ని పార్టీల నాయకులకు కార్యకర్తలకు, ప్రభుత్వ ప్రైవేట్ వైద్యులకు, వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు, స్వచ్ఛంధ సంస్థలకు, అన్ని రకాల సహకారాలు అందించిన అందరికి, ధర్మపురి పట్టణ ప్రజల ప్రక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ ధర్మపురి లక్ష్మి నరసింహుడు అన్ని విధాలుగా ఆయువు ఆరోగ్యాలతో ఉంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ కిష్టయ్య కోరారు.

## స్పర్శ లేని పరామర్శ

(కవిత)

సీజన్...
ఇది పరామర్శల
కాని స్పర్శ లేని పరామర్శలలో
వరద నీటితో జనం తండ్లాట
ఫోటోలకీ ... వార్తలల్ల వార్తకి
లీడర్ల తండ్లాట



చెరువులు, కుంటలు
దారులు, రహదారులు
కట్టలు తెంచుకుని
కోత వడుతూనే ఉన్నాయ్

కట్టలు తెగిన ఓపికలు
కనవడుతలేవే..?
పాపం జనాల చైతన్యమే
కొరవడుతూనే ఉన్నది

వరద నీటితో అయినా
నిద్రలేవనట్టుంది ప్రశ్నించే గొంతుకల లోకం... !!

స్పర్శ లేని పరామర్శల సీజన్ లో
అమ్ముడుపోయిన సమాచార స్రవంతి లో
ఎవ్వరి బాధ వారిదే...
అంతా ముందస్తు వరదల కోసమేనా మరి???

రచన:
**ఆర్. కరుణాకర్, 9959912304**
**జమ్మికుంట**

## అసంఘటిత కార్మికులు అందని సంక్షేమ పథకాలు

- **జిల్లాలో 40 వేల మందికి పైగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు**

**జగిత్యాల జూలై 16 (ప్రజామంటలు):** రెక్కాడితే గాని డొక్కాడని సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న పలువురు కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ ప్రచార లోపంతో వారి దరి చేరడం లేదు. కార్మిక శాఖ అధికారుల ప్రచార లోపం కార్మికులకు శాపం గా మారింది. అవగాహన లోపంతో ఆశించిన ఫలితాలు పొందలేక పోతున్నారు. కార్మిక శాఖ చట్టము ప్రకారం రావాల్సిన ప్రయోజనాలు కార్మికులు పొందలేక అవస్థలు పడుతున్నారు. కార్మిక శాఖ ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఎలాంటి అవగాహన లేక పలు ప్రభుత్వ పథకాలకు దూరమై కార్మికుల కుటుంబీకులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**జగిత్యాల జిల్లాలో 40 వేలకు పైగా కార్మికులు.....**

జిల్లాలో 40 వేల 935 మంది వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఉన్నారు.జిల్లా వ్యాప్తంగా రెండు కార్మిక శాఖ కార్యాలయాలు ఉన్నాయి.జిల్లాలో ఉన్న 40 వేల 935 మంది కార్మికుల్లో 23,561 మంది పురుషులు,17,374 మంది స్త్రీలు ఉన్నారు. అయితే ఇందులో జగిత్యాల కార్యాలయ పరిధి లో 23,324 మంది కార్మికులుండగా 13,985 మంది పురుషులు,8,689 మంది స్త్రీలు ఉన్నారు.మెట్ పల్లి కార్యాలయ పరిధిలో 14,611 మంది పురుషులు,5035 మంది స్త్రీలు ఉన్నారు.

**అందని పథకాలు:**

అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మిక రంగంలో కార్మికుల సంక్షేమం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ అవి అధికారుల ప్రచార లోపంతో కార్మికుల దరి చేరడం లేదు.ఈ పరిస్థితుల్లోతెలంగాణ బీసీ ఉద్యోగుల,ఉపాధ్యాయులు,కార్మికుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కార్మికుల సమాచారం కోసం ఇలా వివరించారు.

**లబ్ధి పొందడం ఇలా.....**

కార్మిక శాఖ నుంచి ఆర్థిక సాయం పొందడానికి సంఘటిత, అసంఘటిత, వివిధ రంగాలకు చెందిన కార్మికులు, కూలీలు అందరూ రూ. 110 చాలనా తో మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబర్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లతో దరఖాస్తు చేసుకోవాలి. కార్మిక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి గుర్తింపు కార్డును జారీ చేసారు. దీంతో ఐదు ఏళ్ల భీమా సైతం చేసుకునే అవకాశం ఉంది. 18 నుండి 60 ఏళ్ల లోపు వారు అర్హులు. సంవత్సరం తర్వాత ఆర్థిక సాయం పొందవచ్చు. తిరిగి రెన్యూవల్ కు రూ. 60 చెల్లిస్తే సరిపోతుంది.

**కార్మిక సంక్షేమ నిధి సేకరణ ఇలా.....**

రాష్ట్రంలో దుకాణాలు, కర్మాగారాలు, మోటారు,రవాణా సంస్థలు, వివిధ సొసైటీలు,ట్రస్టుల్లో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి0ది .ఈ చట్టం పరిధి లో ప్రతి సంస్థ తమ వద్ద పని చేస్తున్న ఒక్కో కార్మికుడికి రూ. వంద వార్షిక చందా (యజమాని వాటా రూ. 70, కార్మికుడి వాటా రూ. 30 ) సంక్షేమ నిధికి చెల్లించాలి. ఈ విధంగా సేకరించిన నిధి లో కార్మిక సంక్షేమ మండలి ద్వారా అర్హులైన కార్మికులకు పథకాల కింద ఆర్థిక సాయం అందుతుంది.

**ప్రయోజనాలు ఇలా....**

కార్మికుడి భార్య రెండు కాన్పులకు రూ. 30 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. కూతురు వివాహంకు రూ. 30 వేలు నగదు ఇస్తారు. నైపుణ్యాలు పొందే శిక్షణకు 90 రోజుల పాటు రూ.300 చొప్పున చెల్లిస్తారు. కార్మికుడు అంగ వైకల్యం పొందితే రూ. 40 వేల నుంచి రూ.లక్ష వరకు సాయం అందిస్తారు.సాధారణ మరణం పొందితే రూ. 1 లక్ష






తో పాటు అంత్యక్రియల ఖర్చులు నిమిత్తం రూ.30 వేలు సాయం అందిస్తారు. ప్రమాద వశాత్తు మృతి చెందితే అంత్యక్రియలు ఖర్చులతో పాటు రూ. 6.30 లక్షల ఆర్థిక సాయం అందుతుంది.

**ఈ-శ్రమ్ పథకం:**

కార్మికుల సంక్షేమం కోసం ఈ-శ్రమ్ పథకం అమలు చేస్తున్నారు.ఈ-శ్రమ్ లో చేరిన ప్రతి అసంఘీటిత కార్మికునికి 12 అంకెలు గల ప్రత్యేక యూనివర్సల్ ఐడి0టిఫికేషన్ నెంబర్ తో గుర్తింపు కార్డు ఇస్తారు.ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్నిరకాల సామాజిక భద్రతా పథకాలు ,వివిధ సంక్షేమ పథకాలు వర్తిస్తాయి. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద రూ.2 లక్షల ప్రమాద మరణ,అంగ వైకల్య బీమా ఉచితంగా కల్పిస్తారు.ఈ ఆర్థిక సాయం కార్మికులకు,లేదా నామినీ ఖాతాలకు నేరుగా జమ చేస్తారు.

**ఈ-శ్రమ్ పథకంలో అర్హులు వీరే.....**

వ్యవసాయ రంగ కూలీలు, ఆశా, అంగన్వాడీ వర్కర్లు, వలస కార్మికులు, ఇళ్లలో, దుకాణాల్లో పని చేసే వారు, కొరియర్స్ బాయ్స్, తోపుడు బండి చిరు వ్యాపారులు, చేపల వ్యాపారులు, పాలు అమ్మేవారు, చేతి వృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు, కూరగాయలు, పండ్ల విక్రేతలు, బీడీ రోలింగ్ కార్మికులు, క్షురకులు, చిన్నసన్న కారు రైతులు, ప్లంబింగ్,సానిటరి, పేంటింగ్, వెల్డింగ్, బావులు తవ్వడం, పూడిక తీసే వారు, ఇటుక బట్టీల్లోని పనివారు, తదితర కార్మికులు ఈఎస్ఐ, ఈపిఎఫ్, సభ్యత్వం లేని వారందరినీ కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులు జాబితాలో అర్హులుగా గుర్తించారు.

**అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలి.**
**-హరి అశోక్ కుమార్**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అర్హులైన కార్మికుల0దరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందేలా అధికారులు చూడాలి. పథకాలు పల్లె వరకు చేరే విధానంగా విస్తృతంగా ప్రచారం చేయాలి. అర్హులైన ప్రతి కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందినప్పుడే లక్ష్యం నెరవేరుతుంది. కార్మికులు సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి. ఈ-శ్రామ్ పోర్టల్ ల్ రిజిస్టర్ చేసుకునే కార్మికుల ప్రశ్నలకు సమాదానాలు చెప్పేందుకు, సమస్యలను పరిష్కరించడానికి జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 14434 కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.

## యువత కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- **ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమం**
- **యువతీ, యువకులకు దిశా నిర్దేశం చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే**

**హుస్నాబాద్ జూలై 16 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగ అభ్యర్థులకు సొంత ఖర్చులతో (15 లక్షలు) ఉచిత శిక్షణతో పాటు నాణ్యమైన విద్య అందించాలని అధ్యాపక బృందాన్ని ఏర్పాటు చేసి హుస్నాబాద్ కేంద్రంలో 250 మందికి 90 రోజులపాటు యువతీ యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఉచిత శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. యువత కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతం గురించి ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని తెలియజేశారు. ఈ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం అయినందున ఇక్కడినుండి యువత కష్టపడి చదివి ఎక్కువ ఉద్యోగాలు సాధించాలని, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగాల్లో (గ్రూప్స్, ఎస్సై ఇతర ఉద్యోగ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు పొందాలని కోరారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం



జరిగిందని తెలియజేశారు. నిరుద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించాలని యువతీ యువకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, అక్కన్నపేట జెడ్పిటిసి భూక్య మంగ తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమానికి పాల్పడుతున్న చిర్ర హన్మంతు రెడ్డి పై చర్యలు తీసుకోవాలనికలెక్టర్ కు ఫిర్యాదు

**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** భూ అక్రమానికి పాల్పడుతున్న చిర్ర హన్మంతు రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ చీటాకోడూర్ లో మరియు కలెక్టర్ కు చైర్మన్ చిర్రా శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేశారు. జనగామ మండలంలోని ఎర్రగొల్ల పహాడ్ గ్రామంలోని సర్వే నంబర్ 154 /0 లో 3 ఎకరాల భూమి చిర్రా శ్రీనివాస రెడ్డి గతంలో కొనుగోలు చేసి స్వయంగా ఖాస్తు చేస్తున్నానని, వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటానని తాను లేని సమయాన హన్మంతు రెడ్డి, వాళ్ళ భార్య కుమారుడు రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల అండదండలతో తన భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు. కోర్టులో కేసు నమోదు చేస్తే కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ (ఐ.ఎ. నం. 401/2022 ఒ.ఎస్.నం. 305/2022 ) శాశ్వతంగా ఇచ్చిందని అన్నారు.అయిన హన్మంతు రెడ్డి బుద్ధి మారకుండా తన అనుచరులు అయిన బత్తిని సతీష్, చిటురు సుధాకర్, పాలమకుల ఐలయ్యలతో మరల అక్రమానికి ప్రయత్నం చేస్తున్నారని ,ఎలాంటి కాగితాలు లేకుండా జనగామ జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నాలుగు ఐదు సర్వే నంబర్ లకు ఒకే హద్దులు చూపుతున్నారు 154/సి1/3, 154/1/2, మరియు 170/ఏ/4/ఆ లలో ఒకే హద్దులు చూపుతూన్నారని, చట్ట పరంగా అనేక తప్పులు చేస్తున్న అధికారులు మాత్రం ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్ తో మౌనంగా ఉంటున్నారని అన్నారు. 154/క్యూఆర్వి ఒక దొంగ కాగితం సృష్టించుకొని తనకు ఇంజెక్షన్ ఆర్డర్ ఉందని అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఏఫ్.ఐ.ఆర్. (232/2022) నమోదు అయిందని అన్నారు . శుక్రవారం కూడా మరల పోలీస్ స్టేషన్



లో ఫిర్యాదు చేశామని అన్నారు. 154/క్యూఆర్వి ప్రస్తుతం వంగ శారదా పేరుపై నమోదు అయ్యి ఉందని అన్నారు. పోలీస్ అధికారులు హన్మంతు రెడ్డి పై విచారణ జరిపించాలని, రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీలో ఉండి పిఎసిఎస్ చైర్మన్ గా ఉన్న తన భూములను అక్రమాలకు పాల్పడితే సామాన్యుల పరిస్థితి ఏమిటో అర్థం కాలేని పరిస్థితి ఉందని రెవెన్యూ పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమానికి పాల్పడుతున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు.

## జమీర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తాటిపర్తి శోభారాణి

**జగిత్యాల ప్రతినిధి జూలై 16 (ప్రజామంటలు):** విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టు జమీర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలువాలని జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ చైర్మన్ శోభారాణి కోరారు. శనివారం జగిత్యాల లోని దివంగత జర్నలిస్ట్ జమీర్ ఇంటికీ వెళ్లిన శోభారాణి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. గత ఐదు రోజుల క్రితం రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలోని, గోదావరి నదిలో చిక్కుకున్న 9 మంది వ్యవసాయ కూలీల వార్త కవరేజ్ చేసేందుకు వెళ్లిన జగిత్యాలకు చెందిన ఎన్ టీవీ ఛానల్ రిపోర్టర్ జమీర్ వరదలో చిక్కుకొని మరణించడం చాల బాధాకరమని జగిత్యాల జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ చైర్మన్, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, జమీర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని, 20 లక్షల ఆర్థిక సాయం, ఇళ్ల స్థలం, ఇంటికీ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్



చేశారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని సర్పంచ్ శోభారాణి కోరారు.

## యాచకులకు గొడుగులు పంపిణీ చేసిన అమూల్య

**కోరుట్ల టౌన్ 16 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణానికి చెందిన ఎన్నమనేని అమూల్య పట్టణంలోని సుమారు ముప్పై మంది



యాచకులు, భిక్షకులకు గొడుగులు, ఆహార పొట్లాలను శనివారం పంపిణీ చేశారు. ఎన్నమనేని శ్రీనివాస్ రావు జయంతి సందర్భంగా ఈ సేవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రేమలత, నంద కిషోర్, వివర్ధిని, వార్డ్ కౌన్సిలర్ జిందం లక్ష్మి నారాయణ, సామాజిక సేవకులు ఎం.డి. సనావోద్దీన్, పుప్పాల నాగరాజు, ఎండి ఆర్బాజ్ మరియు కుటుంబ సభ్యులు సిహెచ్. శ్రీలత, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ పై కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి విడాలి: ఏబీవీపీ

**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** రాష్ట్ర విద్యాశాఖపై కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని విడాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్




ఉల్లెంగుల రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం జనగామ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్దిస్తే మన జీవితాలు బాగుపడతాయని, ఉన్నత చదువులు చదువుకోవచ్చునన్న తెలంగాణ ప్రాంత విద్యార్థుల కల నేటికి కలగానే మిగిలి పోయిందని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు గత కొన్నిరోజులుగా ఎండ, వానను లెక్క చేయకుండా తమ హక్కుల కోసం పోరాడి కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపారని, ప్రతీకార చర్యగా కావాలనే విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో జరిగిన ఫుడ్ పాయిజన్ కి విద్యాశాఖ మంత్రి, అధికారుల అసమర్థతతే కారణం అని అన్నారు. విద్యాశాఖ మంత్రిని క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని, మెస్ బాధ్యత నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, మౌలిక వసతులు లేవని, ఇంటర్-డిగ్రీ విద్యార్థులకి సరైన సమయంలో స్కాలర్ షిప్స్ అందడం లేదని, గురుకుల ఆశ్రమ పాఠశాల్లో భోజన వ్యవస్థ సరిగలేదని రాష్ట్రంలో పూర్తిగా పేద విద్యార్థులు చదుకునే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. మద్యం అమ్మకాల మీద ఉన్న శ్రద్ధ, విద్యార్థుల మీద విద్యారంగం మీద లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి క్షేత్ర స్థాయిలో పర్యటించి విద్యార్థుల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## మారుజోడు రాంబాబు పుట్టినరోజు, అన్నదానం

**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రైతు సమన్వయ



సమితి సభ్యులు రఘునాథ్ పల్లి మాజీ ఎక్స్ జెడ్.పి.టి.సి. మారుజోడు రాంబాబు పుట్టినరోజు సందర్భంగా లోనే శ్రవణ్ కుమార్ జనగామ పట్టణంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద రోడ్ సైడ్ జీవిస్తున్న నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమరాజు మాట్లాడుతూ.... మంచి చేయడంలో సేవ చేయడంలో నిరంతరం ముందుండి ప్రజల కష్టాలను తీర్చే ప్రజా నాయకుడిగా రఘునాథ్ పల్లి మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని జనగామ ఫౌండేషన్ టీం తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీను, జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు తుంగ సతీష్, బింగి నరసింహులు, లకన్ సింగ్ దుబ్బాక వీరస్వామి, నల్ల వంశీ, కొత్తపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట తెగిన చెరువు ను పరిశీలించి, వరద బాధితులకు

**పరిహారం అంద జేసిన**
**ఎమ్మెల్యే డా. సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ**

**సారంగాపూర్ జూలై 16 (ప్రజామంటలు):** సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామంలో ఇటీవలి భారీ వర్షాలకు పటేళ్లకుంట చెరువు కట్ట తెగిన అనంతరం మరమత్తులు చేయగా చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ. అనంతరం గ్రామానికి చెందిన తోట పోచవ్వ, దుబ్బయ్య, దమ్మ గంగారెడ్డి లకు



చెందిన ఇండ్లు ఇటీవల వర్షాలకు పాక్షికంగా ధ్వంసం కాగా ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి మంజూరైన 3,200 రూపాయల నష్ట పరిహారం అందజేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ. అనంతరం గ్రామంలో మార్కండేయ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామానికి చెందిన కుడుకాల గంగమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు,సర్పంచ్ శ్రీలత ప్రభాకర్, వైస్ ఎంపీపీ సురేందర్, యూత్ అధ్యక్షుడు మధన్, సోషల్ మీడియా కన్వీనర్ వంశీ, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రసాద్ శాంసన్, రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో రవీందర్, గ్రామ శాఖ చిరంజీవి, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఎంపిటిసి సుధాకర్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ వేదికగా విభజన సమస్యలపై పోరాడాలి !

విభజన సమస్యలపై ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కనిపించడం లేదు. నిజానికి చట్టబద్దంగా రావాల్సిన అనేక అంశాల విషయంలో కలసి పోరాడాన్న సన్నద్దతను తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించడం లేదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. అలాగే ఎపి ప్రభుత్వం కేంద్రాన్ని పల్లెత్తు మాట కూడా అనడం లేదు. ఇక తెలంగాణ సిఎం కెసిఆర్ కేంద్రం పై యుద్ధం ప్రకటించినా లాభం లేకుండా పోతున్నది. విభజన అంశాలపై సిఎం జగన్‌తో కలసి గట్టిగా పోరా డాలన్న చొరవ చూపడం లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగబోతున్న క్రమంలో ఇరు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై ఉమ్మడి అవగాహనకు రావాలి. ఎంపిలో చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. ముందుగా విభజన సమస్యలను గుర్తించి వాటిని పార్లమెంట్ ఉభయసభ్లో నిలదీయాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేకపోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. రాష్ట్రాలను ఉద్ధరించామన్న ధోరణిలో ఉంది. ఈ క్రమంలో కేంద్రం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా చట్టబద్దం గా రావాల్సిన నిధులను కూడా ఉదారంగా ఇచ్చినట్లుగా ప్రకటించుకుంటోంది. ఇటీవల హైదరాబాద్ సభలో ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కెసిఆర్ సర్కార్ కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బుల పైనా జవాబుదారీతనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించాలి. కానీ ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం ద్వారా వీరు కూడా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్లనే కేంద్రాన్ని నిలదీయలేక పోతున్నారు. కెసిఆర్ సర్కార్ అంతో ఇంతో కేంద్రాన్ని నిలదీస్తున్నా జగన్ మాత్రం అస్సలు నిలదీయడం లేదు. ఈ క్రమంలో విభజన సమస్యల విషయంలో ఉమ్మడి పోరాటా నికి సిద్ధంకావాలి. ముఖ్యంగా జగన్ సర్కార్ స్నేహపూర్వక వాతావరణంలో అయినా కేంద్రంతో పోరాడాలి. అలాగే ఆర్థికరంగం దివాళా తీస్తున్నా నగదు బదిలీ పథకాలను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థిక లోటు భర్తీ గురించి జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపి వేతకు కూడా జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేకపోతోంది. విశాఖ ఉక్కు కార్మికులకు భరోసా ఇవ్వలేక పోతోంది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడడంలేదు.

విశాఖ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో ఆడుకోవడం తప్ప కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే సత్తా కూడా కానరావడం లేదు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు. ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు గత మూడేళ్లలో అనేకం జరిగాయి. కఠినచర్యలు తీసుకోక పోవడంపై దోషుల్లో మార్పు కానరావడం లేదు. ప్రత్యేక హోదాను గత ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని, పోలవరం ప్రాజెక్టును లంచాల కోసం చంద్రబాబు చేపట్టారని, అమరావతి చంద్రబాబు బినామీలని ప్రచారం చేసిన జగన్.. వాటినుంచి బయటపడే మార్గం మాత్రం అనుసరించలేదు. రాష్ట్రంలో జరిగే ప్రతి అంశాన్నీ ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఆపాదిస్తూ, నిందలు వేస్తూ, ఏ ఒక్క సంఘటనకూ ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత తీసుకోవటం లేదు. మూడేళ్ల పాలనా కాలంలో ముఖ్యమంత్రి కానీ, ఆయన మంత్రివర్గ సహచరులు కానీ మొత్తంగా



ఎదురు దాడికే పాల్పడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక హోదాను ఢిల్లీకి తాకట్టు పెట్టిందని, హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ కొరకు కక్కుర్తి పడిందనీ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే, ఢిల్లీ వెళ్లి కేంద్రం మెడలు వంచి హోదా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లయినా మోదీ మెడలు వంచలేదు కదా..మోకరిల్లారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు. దీని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రా నిదే. అలాంటి ప్రాజెక్టును చంద్రబాబు ప్రభుత్వం కేవలం లంచాల కోసం, అవినీతి కోసం తాను నిర్మాణం చేస్తానని చేపట్టారు. తన అనుయాయు లకు, అయిన వారికి ఇచ్చారని జగన్ ఎన్నికల ముందు ప్రజలను నమ్మించారు. పోలవరాన్ని ఏటీఎంగా, పేటీఎంగా వాడేసుకుంటున్నట్లు ప్రచారం చేశారు. అధికారం లోకి రాగానే పోలవరం రివర్స్ టెండర్ల పేరిట డ్రామా ఆడారు. పోలవరంలో అవినీతిని వెలికి తీయలేక పోయారు. పోలవరాన్ని కేంద్రానికి అప్పచెప్ప కుండా చంద్రబాబు ఇచ్చిన కాంట్రాక్టర్లకే పనులను కట్టబెట్టారు. అదిగో... ఇదిగో అన్న ప్రాజెక్టు పనులను నత్తనడకలా చేశారు. భారీ వర్షాలు కురిసి నీరు వృధాగా పోతున్నా మరో రెండేళ్లలోను పోలవరం పూర్తి అవుతుందన్న నమ్మకం లేకుండా చేశారు. గతంలో 77 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను మూడేళ్ళ పాలనలో మరో పది శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. దీనిపై కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా అధికశాతం లెక్కలు వేసి కేంద్రం మొండికేసేలా చేశారు. ఇకపోతే రాజధానిగా అమరావతిని చంద్రబాబు కంటే ఎంతో మిన్నగా నిర్మిస్తామని చెప్పారు. రాజధానికి 30 వేల ఎకరాలు కావాలనీ అసెంబ్లీలోనే ప్రకటించారు. రాజధాని మార్పుపై తనపై వచ్చే అబద్దాలు, కారుకూతలని ప్రతిపక్ష హోదాలో జగన్ మోహన్ రెడ్డి అన్న మాటలు ప్రజల మరువలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రాజధానిపై మాట మార్చారు. రాజకీయాల్లో ప్రజాసేవచేయడంలో నిబద్ధత ఉండాలి. కల్లబొల్లి ఇకబుర్లతో ప్రజలను నమ్మిం చడం సులువే. కానీ అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధి కావాలి. ఇది ఇప్పుడు అవసరం. అందుకు తెలుగు వల్లభులు నిందలు వేయడం మాని ప్రజాసంక్షేమకార్యక్రమాలరు పెద్దపీట వేయాలి. అభివృద్ధి ఎజెండగా పనిచేయాలి. ఉమ్మడి పోరాటాలకు సిద్ధం కావాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# మానవ సేవ

రాజుగారు కొలువులో వున్న సమయాన "హంపీ రాజ్యాన్ని పాలించే రాజు దగ్గరనుండి ఉత్తరం వచ్చిందని "మంత్రి తెలిపాడు. ఆమాట విని రాజు ఆశ్చర్యం ప్రకటించారు ,' ఎక్కడ మధురై... ఎక్కడ హంపీ...అంతదూరానున్న రాజుగారు తనకు ఉత్తరం పంపవలసిన అవసరం ఏమిటి' అనుకొంటూ "చదివి వినిపించండి" అన్నాడు రాజు

"మధురై పాలించే రాజు గారికి అభివందనములు. ఉగాది రోజున ఉత్తమ మానవ సేవను అందించే వ్యక్తిని మేము గౌరవించాలన్న ఉద్దేశ్యంతో చుట్టుప్రక్కలున్న రాజ్యాలకు మా మనుషులను పంపించాము. వారు సేకరించిన వివరములను ఆధారముగా తీసుకొని మీ మధురై నగరములో నివసించుచున్నడెబ్బై సంవత్సరాల వయసు కల కళ్యాణ సుందరయ్య గారిని ఎన్నిక చేసాము. ఆయన మానవసేవను గౌరవిస్తూ అయనకు వెయ్యి బంగారు నాణెములు ఇచ్చి సత్కరించవలెనని తీర్మానించాము, కళ్యాణ సుందరయ్య గారిని రాజమర్యాదలతో తీసుకొని వెళ్ళుటకు మీరు అనుమతించవలెనని కోరుతున్నాము." అంటూ మంత్రి ఉత్తరాన్ని చదివాడు.

తన రాజ్యంలో ఇంతటి గొప్ప వ్యక్తి వున్నాడా అంటూ అతని వివరాలు తెలుసుకొని రమ్మని వేగులను పంపాడు మరుసటి రోజు రోజు వేగులు వచ్చి కళ్యాణ సుందరయ్య గురించిన వివరములు తెలిపారు.

కళ్యాణ సుందరయ్య గురుకుల పాఠశాలలో చదువుకున్నాడు. అతని తండ్రి పెద్ద ధనవంతుడు. తల్లి తండ్రులు మరణించినతరువాత తన ఆస్తి అంతా అనాధ పిల్లల పెంపకానికి ,వృద్ధుల పెంపకానికి ఆశ్రమాలు నిర్మించి వాటి పోషణకై ఆస్థి అంతా ఖర్చుపెట్టాడు. అనాధ పిల్లలలకు, వృద్దులకు సేవచేస్తూ గడుపుతున్న అతని దగ్గర ఒక్క దమ్మిడీ నాణెం లేదని వేగులు చెప్పారు.

హంపీ రాజు గారిచేత సత్కారం ఇంతవరకు చూడలేదు.మీరు అంగీకరిస్తే నాకు తండ్రి హోదాలో నా రాజభవనానికి వచ్చారంటే నేను మీకు సేవ చేసుకొంటాను " అన్నాడు రాజు.



ముగించుకొని మధురైకి తిరిగి వచ్చాడు కళ్యాణ సుందరయ్య.

తాను తీసుకొని వచ్చిన వెయ్యి బంగారు నాణెముల లో కొంతభాగం మధురై నగరములోనున్న వృద్ధాశ్రమాలకు, అనాధపిల్లల ఆశ్రమానికి ఇచ్చాడు. మిగిలిన నాణెములను తన సొంత గ్రామం అభివృద్ధికి ఇచ్చాడు. ఇపుడు అతని చేతిలో ఒక్క బంగారు నాణెం కూడా లేదని రాజుగారికి తెలిసింది.

కళ్యాణ సుందరయ్యను కలుసుకొని నమస్కరించి "అయ్యా, మీలాంటి వారిని

"మహారాజా, మానవసేవలో వున్న ఆనందం వేరెందులోనూ లేదు. నాకు రాజభోగాలు అనుభవించాలన్న ఆలోచనలేదు. నన్ను క్షమించండి "అన్నాను కళ్యాణ సుందరయ్య.

మరి కొంత కాలానికి రాజుగారు తన పదవిని వేరొకరికి అప్పగించి అదే ఆశ్రమంలో కళ్యాణ సుందరయ్యతో పాటు నివసించి మానవ సేవ చేయ్యసాగాడు.

ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి, 09787446026

# ఉపాసన, ఉపవాసాలకు ఉద్దిష్ట మైనది దక్షిణాయణం

మన పూర్వికులు సూర్య భగవానుని గమనం ప్రకారం యుగాలుగానూ, యుగాలను సంవత్సరములుగానూ, సంవత్సరములను మాసములు గానూ, మాసములను వారములు గానూ, వారములను రోజులు గానూ, రోజులను జాములు గానూ, జాములను ఘడియలు గానూ కాల గమనాన్ని తెలుసు కోవటానికి విభజించారు. సంవత్సరంలో ఉన్న 12 మాసములను రెండు ఆయనాలుగా విభజించారు. సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశించినప్పుడు ఉత్తరాయణం, కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు దక్షిణాయణం ఏర్పడతాయి.

ఖగోళ శాస్త్రం ప్రకారం జనవరి 15 నుంచి జూలై 15 వరకు ఉత్తరాయణం, జూలై 16 నుంచి జనవరి 14 వరకు దక్షిణాయనం అని అంటారు. సాయన ఉత్తరాయణం ప్రతి సంవత్సరం డిశంబర్ 21–22 తేదీల్లో ప్రారంభం అవుతుంది. అలాగే సాయన దక్షిణాయణం జూన్ 21–22 తేదీల్లో ప్రారంభం అవుతుంది. అయితే భారతీయ గ్రహగణితం నిర్ణయ గణితం కాబట్టి ఆయనాంశ కారణంగా సాయన, నిర్ణయ సంక్రాంతుల్లో ఇలా మార్పు కననిపిస్తుంది.

ఖగోళ శాస్త్రం ప్రకారం.. సూర్యుడి గమనంలో మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని తెలుసు. కానీ సూర్యోదయాన్ని గమనిస్తే, అది తూర్పు దిక్కున జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది ఏడాదిలో 2 రోజులు మాత్రమే. అవి మార్చి 21, సెప్టెంబరు 23. మిగతా ఆరు నెలలు ఈశాన్యానికి దగ్గరగా, మరో 6 నెలల ఆగ్నేయానికి దగ్గరగా సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని ఉత్తరాయణం అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు. సూర్య గమణాన్ని బట్టి మన భారతీయులు కాలాన్ని రెండు భాగాలుగా విభజించారు . భూమధ్యరేఖకు ఉత్తరదిశలో సూర్యుడు కనిపిస్తే ఉత్తరాయణమని, దక్షిణంగా సంచరించినప్పుడు దక్షిణాయమని అన్నారు. ఏడాదిలో 6నెలలు ఉత్తరాయణం.. 6నెలలు దక్షిణాయనం. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి నప్పుడు ఉత్తరాయణం.. కర్కాటక రాశిలోకి ప్రవేశించి నప్పుడు దక్షిణాయనం ప్రారంభమవుతుంది. సంక్రమణం ప్రవేశించిన తరువాత మొదటి 6గంటల 49 నిముషములు పుణ్యకాలంగా, 2 గంటల 16 నిమిషములు అత్యంత పుణ్యకాలంగా శాస్త్రములందు చెప్పబడింది. ఆ సమయంలో స్నాన, దాన, జపాదులేవైనా అధిక ఫలితాలనిస్తాయి.

ఆధ్యాత్మిక పరంగా ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇలాంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సాయం ఎంతో అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం అయ్యింది. శ్రీహరి ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు నిద్రలేస్తారు. ఈ సమయంలో యోగులు, మఠాధిపతులు చాతుర్మాస దీక్షను చేపడతారు. శాస్త్రీయంగా దక్షిణాయనంలో సూర్యకాంతి భూమి మీద తక్కువగా ప్రసరిస్తుంది. ఫలితంగా జీవులలో రోగ నిరోధకశక్తి క్షీణించి రోగాల బారిన పడతారు. వీటిని నిరోధించడానికి ఈ కాలంలో బ్రహ్మచర్యం, ఉపసాన, తరుచుగా ఉపవాసాలు, పూజలు, వ్రతాల పేరుతో పాటించే నియమాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. ఎలా చూసిన దక్షిణాయనంలో చేసే జప, దాన, పూజలు ఆరోగ్యాన్ని, అధ్యాత్మిక అనుభూతుని ప్రసాదించడంతో పాటు పరమాత్మ పాదాలను చేరుస్తాయి. దక్షిణాయనంలో పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు చేయడం, సాత్వికాహారం ఫలితాన్నిస్తాయి. ముఖ్యంగా దక్షిణాయనం లోనె పితృ దేవతలు తమ సంతానం ఇచ్చే శ్రాద్ధాలు, విశేష తర్పణాలను స్వీకరించేందుకు భూమిపైకి వస్తారని అంటారు. ఈ సమయంలోనే పితృదేవతారాధనకు సంబంధించిన మహాలయ పక్షాలు వస్తాయి. పితృదేవతలను సంతృప్తిపరిస్తే, వారి అను గ్రహంతో సంతానాభివృద్ధి జరుగుతుంది. శ్రాద్ధాదులు నిర్వహించక పోవడం కూడా సంతాన లేమికి ఒక కారణమని పెద్దలు పేర్కొంటారు. బతికుండగా తల్లిదండ్రుల సేవ, మరణించాక శ్రాద్ధాలు చేయడం విధి, ఎంతో ముఖ్యం, శుభప్రదం. పితృ రుణం తీర్చుకోవడానికి అది మార్గం. అంతేకాదు కని పెంచిన తల్లిదండ్రులకు అది ఒక కృతజ్ఞతా పూర్వక చర్య. ధ్యానం, మంత్ర జపాలు, సూర్యోదయానికి ముందే లేచి



పవిత్ర నదుల్లో స్నానాలు, పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు, సాత్వికాహారం (శాకాహారం) తీసుకోవడం, అవసరంలో ఉన్న వారికి దానం చేయడం, అన్నదానం, తిల (నువ్వుల ) దానం, వస్త్ర దానం, విష్ణు పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, సూర్యారాధన, ఆదిత్య హృదయ పారాయణం చేస్తే అవి శరీరానికి, మనసుకు మేలు చేస్తాయని, పాపాలు తొలగి పోతాయని శాస్త్రాలు తెలుపుతున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# సమస్యలపై స్పష్టతతో సాగాలి

## అధికార పార్టీ తీరుపై లెఫ్ట పార్టీల ఆగ్రహం

## అమరావతి, పోలవరం, ఉక్కు ఫ్యాక్టరీపై నిలదీయాలి

అమరావతి,జూలై16 : వివిధ అంశాలపై పార్లమెంటులో పోరాడాలని టిడిపి నిర్ణయించినందున, అధికార వైసిపి కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలని లెఫ్ట్ తదితర పార్టీలో కోరుతున్నాయి.

పోలవరం, విశాఖ ఉక్కు, రాజధానిపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాలని అన్నారు.

మూడేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా ఎపి వెలుగొందుతోంది. మూడు రాజధానులు అంటూ ఆంధ్రుల రాజధాని అమరావతిని దేశ ప్రజల ముందు నవ్వులపాలు చేశారు. ఆఖరికి అత్యున్నత న్యాయస్థానం రాజధాని మార్పు అధికారం శాసనసభకు లేదని చెబితే, న్యాయమూర్తులకు కూడా మరక అంటకట్టారు. రాజ్యాంగ వ్యవస్థలపై కాలు దువ్వకుండా రాజధాని నిర్మాణం చేసివుంటే బాగుండేది. మూడేళ్లుగా జనగ్ సర్కార్ రాజధాని, పోలవరం, విశాఖ విషయంలో గట్టిగా నిలబడలేక పోయింది. రాజధాని అమరావతిపై ఎడారి అనీ, స్మశానం అనీ, కమ్మవారిదే అనీ, చంద్రబాబు బినామీలది అనీ చాలా పేర్లు పెట్టి చివరకు రాజధాని రైతులను రోడ్డెక్కాలా చేశారు. మూడు రాజధానులు అనే మూర్ఖపు ఆలోచనతో మూడు ప్రాంతాల్లో విభజన మంటలు రేపారు.

అరచాకాలను అడ్డుకోలేక పోతున్నారు. ప్రశ్నించిన వారిని వేధిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో, రైల్వేస్టేషన్లో అత్యాచారాలు నమోదయ్యాయి. ప్రభుత్వ పాలనను విమర్శించే వారిపై దాడులు దారుణం కాక మరోటి కాదు. చోరీ కేసులో అబ్దుల్ సలాం పోలీసు వేధింపులకు తాళలేక నలుగురు కుటుంబసభ్యులతో రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కర్నూలులో వజీరా, పులివెందులో నాగమ్మ, నంద్యాలలో మహాలక్ష్మి, గుంటూరులో రమ, చిలకలూరిపేటలో అనూష, గుంటూరులో భూక్య రమాబాయ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం... ఇలా ఎందరో విగతజీవులయ్యారు. మానసిక వికలాంగురాలిపై, మూగ మహిళపై అత్యాచారాలు జరిగాయి. పేరేచర్లలో ఒక దళిత మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో 80 మంది నిందితులు ఉన్నారని పోలీసులే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయినా ప్రభుత్వం ప్రతి అంశాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీపై నిందలు వేస్తూ, ఏ ఒక్క సంఘటనకూ బాధ్యత తీసుకోవటం లేదు. ప్రతిపక్షాలపై దాడులు జరిగినా, ధరలు పెంచినా, చెత్తపన్ను వేసినా, లక్షల కోట్లు అప్పులు చేసినా అన్నింటికీ గత ప్రభుత్వంలో జరగలేదా అన్నదే వైకాపా సమాధానంగా ఉంది. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ మంచి చేస్తూ కులమతాలు, లంచాలు, వివక్షకు తావు లేకుండా మూడేళ్లలో రూ. 1.65 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో పారదర్శకంగా జమ చేశామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గర్వంగా ప్రకటించుకుంటున్నారు. అయితే రోడ్ల దుస్థితి కానీ, విద్యుత్ సమస్యలపై కానీ ఏనాడు దృష్టి సారించలేదు. నేను చూశాను.. నేను విన్నాను.. నేను ఉన్నాను అని చెప్పిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన తరవాత చేస్తున్న పనులను సమర్థించుకుంటున్నారు. పేదలకు ఎంత వీలైతే అంత మేర మేలు చేసే ప్రభుత్వం తమదని అంటూ డబ్బులను పందేరం చేస్తున్నారు. అర్హత ఉన్న వారికి ఏ విధంగా ఎగ్గొట్టాలని చూసే ప్రభుత్వం కాదిది అంటూ గత ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారు. . అర్హులందరికీ కులం, మతం, ప్రాంతం, పార్టీ అనే తేడా చూడకుండా సంతృప్త స్థాయిలో పథకాలు అందించే ప్రభుత్వం మనదని సీఎం జగన్ ప్రకటించుకుంటున్నారు. టీడీపీ హయాంలో చేసిన అప్పుల కంటే ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న అప్పులు తక్కువేనని తాజాగా విశాఖలో సీఎం జగన్ స్పష్టం చేశారు.

అప్పులు చేసి కూడా టీడీపీ సర్కారు ప్రజలకు మంచి చేయలేదని విమర్శించారు. అసత్యాలతో ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని విపక్షాలపై ధ్వజమెత్తారు.

# యూపిలో వారంపాటు స్వాతంత్ర్య దినోత్సవాలు

## పోరాట యోధుల ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

## ఖచ్చితంగా ప్రజలు, అధికారులు పాల్గొనేలా చర్యలు

లక్నో,జూలై16 : స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నందున ప్రతీ జిల్లాలో ఈ ఏడాది ప్రత్యేక కార్యక్రమంగా ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు యూపి ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో పంద్రాగస్టును పురస్కరించుకొని వారోత్సవాలు నిర్వహించనున్నారు. తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జరగబోయే ఆగస్టు 15న విద్యాసంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవును రద్దు చేస్తూ సీఎం యోగి ఆదిత్యనాథ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఈ ఏడాదికి 75 సంవత్సరాలు పూర్తి కానుంది. కాగా, వారోత్సవాల్లో ప్రతీరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో యూపీలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వాతంత్ర్య పోరాట యోధులకు సంబంధించిన ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగానే అన్ని విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అలాగే, ఎన్‌సీసీ, స్కౌట్ విద్యార్థులతో పాటు స్వచ్ఛంద సంస్థలను, వ్యాపార సంస్థలను కూడా ఇందులో పాల్గొనేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపడతామని, దీనిని జాతీయ ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలన్నారు. ఇకపోతే ఇప్పటికే యూపిలో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పుడల్లా అక్కడ బుల్‌డోజర్లు రంగంలోకి దిగుతున్నాయి. పోలీసులకన్నా ముందు అవి రోడ్లమీదికొస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు సైతం ఈ విషయంలో యూపీని ఆదర్శంగా తీసుకుంటున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. తమ డిమాండ్లు న్యాయమైనవనీ, వాటిని ప్రభుత్వం బేఖాతరు చేస్తున్నదనీ భావించినప్పుడు ప్రజలు ఉద్యమిస్తున్నారు. అయితే ఈ పేరుతో కావాలనే ఆస్తుల విధ్వంసం జరుగుతోంది. కానీ హింసకు, విధ్వంసానికి దిగడం క్షమార్హం కాని నేరం. ఇలాంటి చర్యలవల్ల అంతిమంగా తామే నష్టపోతామని ఆందోళనకారులు తెలుసుకోవాలి. సమాజంలో అశాంతి సృష్టించాలనీ, అలజడులు రేపాలనీ కుట్రలు పన్నే అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామని ప్రభుత్వాలంటే అభ్యంతరపెట్టేవారు ఉండరు. నిందితులుగా ముద్రపడినవారి ఇంటి నిర్మాణాలు స్థానిక మున్సిపల్ సిబ్బందికో, జిల్లా అధికార యంత్రాంగానికో హఠాత్తుగా చట్టవిరుద్ధమైనవిగా కనబడతాయి. నోటీసిచ్చి 24 గంటలు గడవకుండానే, వారికి సంజాయిషీ ఇచ్చే వ్యవధి ఇవ్వకుండానే ఇళ్లను బుల్‌డోజర్‌తో కూల్చేస్తారు. బుల్‌డోజర్‌లు ఉపయోగించి ఇళ్లు, దుకాణాలు నేలమట్టం చేసే పోకడలను సవాల్ చేస్తూ ఇప్పటికే సుప్రీంకోర్టులోనూ, అలహాబాద్, మధ్యప్రదేశ్ హైకోర్టుల్లోనూ వ్యాజ్యాలు దాఖలయ్యాయి. అయితే అసాంఘిక శక్తుల అణచివేతను ప్రజలుకూడా స్వాగతించడం విశేషం.

# గోదారి తగ్గుముఖం



మొదటిపేజీ తరువాయి..

తీవ్ర ఆటంకం ఏర్పడింది. ముంపు ప్రాంతాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలు నీటమునిగాయి. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. కరకట్టకు పలుచోట్ల స్లూయిస్‌లకు లీక్‌లు తలెత్తాయి. ఈ ప్రభావం అయ్యప్పకాలనీపై తీవ్రంగా పడింది. సుభాష్‌నగర్ కాలనీ చుట్టూ కట్ట ఉన్నప్పటికీ ముంపు తప్పలేదు. లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. కరకట్టపైకి ఎవరినీ అనుమతించవద్దని చెప్పారు. మరోవైపు.. భద్రాచలం వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించారు. భద్రాచలం వద్ద వరద సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు ఆంధ్రప్రదేశ్ లోని గోదావరి వరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రస్తుత నీటిమట్టం 20.60 అడుగులుగా ఉంది. ఇంకా ప్రవాహం పెరిగే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. వరద యధవిధిగా కొనసాగితే, 44 మండలాల్లోని 628 గ్రామాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 10 ఎన్డీఆర్ఎఫ్, 10 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కీలక శాఖల ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టాయి. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో కృష్ణమ్మ ఉరకలు వేస్తోంది. కర్ణాటక ప్రాజెక్టులు నిండుకుండలా మారడంతో.. అక్కడి అధికారులు వచ్చిన నీటిని దిగువకు వదులుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా నదిపై ఉన్న మొట్టమొదటి ప్రాజెక్టు జూరాలకు రెండు రోజులుగా వరద వస్తోంది. తుంగభద్ర జలాశయం నిండిపోవడంతో అక్కడి నుంచి విడుదల చేసిన నీరు సుంకేసులకు చేరాయి.

జూరాల వద్ద ప్రస్తుతం 1.43 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని అధికారులు చెబుతున్నారు. ఆల్మట్టి జలాశయంలోకి 1.18 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా.. దిగువకు 1.12 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు 1.30లక్షల క్యూసెక్కుల వరద రాగా.. 18 గేట్లు ఎత్తి 1.33 లక్షల క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. భీమా నదిపై ఉన్న ఉజని ప్రాజెక్టుకు సైతం వరద భారీగా వస్తోంది. దీంతో జలాశయంలో నీటినిల్వ 70 టీఎంసీలు దాటింది. ఏ క్షణాన్నైనా ఉజని ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. కాగా.. జూరాలకు మరి కొన్ని రోజులపాటు వరద ఇదే విధంగా కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు తుంగభద్ర నదిలోనూ వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. తుంగభద్ర జలాశయం నుంచి 30 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఇది శుక్రవారానికి ఆర్డీఎస్ ఆనకట్టకు చేరే అవకాశం ఉంది. తుంగభద్ర నదిలో వరద ప్రవాహం పెరిగడంతో ముందస్తు జాగ్రత్తగా సుంకేసుల జలాశయాన్ని ఖాళీ చేశారు. అందులో ఉన్న నీటిని దిగువకు వదిలేశారు. సుంకేశుల ద్వారా శ్రీశైలం ఆనకట్టకు నీటిని విడుదల చేశారు. మంత్రాలయం వద్ద స్నాన ఘాట్లు పూర్తిగా మునిగిపోయాయి. రచ్చుమర్రి, మాధవరం ఎత్తిపోతల పథకాల చెంతకు నీరు చేరింది. రైల్వే వంతెన, మాధవరం వంతెన వద్ద నది ఉధృతంగా ప్రహిస్తోంది. పలు ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్తు మోటార్లు నీట మునిగాయి. మంత్రాలయం వద్ద భక్తులను స్నానాలకు వెళ్లనీయకుండా బారికేడ్లు పెట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గుముఖం పడుతున్నది. ఎగువన వర్షాలు ఆగిపోవడంతో వరద తగ్గుతున్నది. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీకి 16,71,388 క్యూసెక్కుల నీరు వస్తున్నది. అయితే అధికారులు ప్రాజెక్టు మొత్తం 85 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక సరస్వతి (అన్నారం) బ్యారేజీకి 2,41,891 క్యూసెక్కుల వరద వస్తుండగా, 66 గేట్లు ఎత్తి మొత్తం నీటిని కిందికి వదులుతున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా వరద తగ్గుతున్నది. దీంతో అధికారులు గేట్లు మూసివేశారు. ప్రస్తుతం 47,215 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 40,984 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 1087.90 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు. శ్రీరాంసాగర్ గరిష్ట నీటినిల్వ 90.30 టీఎంసీలు కాగా, ఇప్పుడు 76.10 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. మరోవైపు ఈ క్రమంలోనే హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరో బాంబ్ పేల్చింది. తెలంగాణలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఆదివారం, సోమవారం అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. శుక్రవారం ఒడిశా తీరం, పరిసర ప్రాంతంలో ఉన్న అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతంలోని ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరంలో కొనసాగుతుందని వివరించారు. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కి.మీ వరకు విస్తరించి ఉందని పేర్కొన్నారు. తాజాగా శనివారం సాయంత్రం ఒక్కసారి హైదరాబాద్‌లో వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, టోలీచౌకీలతో పాటు తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో విద్యుత్, జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు.

## ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా
# బెంగాల్ గవర్నర్

మొదటిపేజీ తరువాయి..

బెంగాల్ గవర్నర్ ధన్‌కర్‌కు పదోన్నతి లభించింది. ఎన్డీయే ఉపరాష్ట్రతి అభ్యర్థిగా జగదీప్ ధన్‌కర్ పేరును బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సమావేశం జరిగిన అనంతరం ఆయన పేరును నడ్డా వెల్లడించారు. ఈ సమావేశంలో జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్, గడ్కరీ, తదితరులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే తరపున బరిలో నిలిచిన జగదీప్ ధన్‌కర్ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్నారు. బుధవారం నాడు



బీజేపీ కీలక నేత అమిత్ షాతో ధన్‌కర్ భేటీ అయ్యారు. నాలుగు రోజుల వ్యవధిలోనే ధన్‌కర్ పేరును ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీజేపీ అధిష్టానం ప్రకటించడం గమనార్హం. జులై 19తో ఉప రాష్ట్రపతి అభ్యర్థుల నామినేషన్ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన బీజేపీ పార్లమెంటరీ బోర్డు జగదీప్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ఇవాళ ఉదయం ధన్ కర్ ప్రధాని నరేంద్రమోడీతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో ధన్‌కర్ పేరును ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీజేపీ అధిష్టానం ప్రకటించడం విశేషం. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా కేంద్రమాజీ మంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్, గవర్నర్లు ఆనందీబెన్ పటేల్, తమిళిసై సౌందరరాజన్, థావర్‌చంద్ గెహ్లాత్‌ల పేర్లు వినిపించాయి. అయితే బీజేపీ అనూహ్యంగా జగదీప్ ధన్‌కర్ పేరు తెరపైకి వచ్చింది. శుక్రవారం ధన్ కర్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు.

## వరద బీభత్సంపై సీఎం కేసీఆర్
# ఏరియల్ సర్వే

మొదటిపేజీ తరువాయి..

నీట మునిగిపోయింది. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. గోదావరి పరీవాహక ప్రాంతంలో పోటెత్తిన వరదల నేపథ్యంలో ఏరియల్ సర్వే చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్వహించారు. ఈ మేరకు సీఎంఓ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆదివారం ఉదయం ఏరియల్ సర్వే చేపట్టనున్నారని వెల్లడించింది. కడెం నుంచి భద్రాచలం వరకున్న గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఏరియల్ సర్వే కొనసాగుతుందని తెలిపింది. ఈ సర్వేలో సీఎంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పాల్గొననున్నారని వెల్లడించింది. దీనికి సంబంధించి హెలికాప్టర్ రూటు సహా తదితర విధి విధానాలను అధికార యంత్రాంగం పర్యవేక్షించి రూట్ ను ఫైనల్ చేయనుంది. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని వైద్యశాఖ అధికారులను సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశించారు. సహాయక చర్యల్లో స్పీడ్ పెంచాలని సూచించారు. గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోని ఆసుపత్రులకు చెందిన డాక్టర్లు, ఉన్నతాధికారులతో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సీఎం ఏరియల్ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన కార్యాచరణపై వైద్యారోగ్య శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇదిలా ఉంటే.. భద్రాచలంలో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. అయితే శుక్రవారంతో పోలిస్తే.. గోదావరి వరద కాస్త తగ్గుతోంది. గంటగంటకూ వరద ఉధృతి తగ్గుతుండటంతో.. ప్రస్తుతం 71.90 అడుగులకు చేరింది. వరద బాధితుల కోసం జిల్లాకు 10 ఎన్డీఆర్ఎఫ్, 5 ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్స్ ను తరలించారు. 95 ముంపు బాధిత గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొత్తం 77 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 20 వేల 922 మందిని.. సెంటర్లకు తరలించారు. భద్రాచలం టౌన్ తో పాటు చుట్ట పక్కల ప్రాంతాలు, ముంపు ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. భద్రాచలం దగ్గర 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా గోదావరి నీటిమట్టం పెరిగిందని స్థానికులు తెలిపారు. వరద కొనసాగడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా, వరదల వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోని దవాఖానాలకు చెందిన డాక్టర్లు, ఉన్నతాధికారులతో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు(ఊజీసతిబర సజీనీ) సమీక్షాసమావేశాన్ని నిర్వహించనున్నారు. ములుగు జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి ప్రస్తుతం శాంతించింది. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ దగ్గర 18.610 మీటర్ల నుంచి 17.500 మీటర్లకు వరద ప్రవాహం తగ్గింది. కాగా... మూడో ప్రమాద హెచ్చరిక ఇంకా కొనసాగుతోంది. వందలాది గ్రామాలు జలదిగ్బంధలోనే ఉన్నాయి. మరోవైపు ఈరోజు ఏటూరునాగారంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించనున్నారు. అటు భూపాలపల్లి జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటిస్తున్నారు. వరంగల్‌లో వరద పరిస్థితులపై సీఎం కేసీఆర్ వరంగల్ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో కలిగిన నష్టం వివరాలను తెలుసుకున్నారు. వరంగల్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. వరంగల్ ప్రాంతంలో వరద పరిస్థితిపై సమీక్షించారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో.. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో గవర్నర్ తమిళసై సౌందర రాజన్ పర్యటించనున్నారు. న్యూ ఢిల్లీలో భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ వీడ్కోలు విందుకు హాజరు కావాల్సి ఉన్న రాష్ట్రంలోని తీవ్ర వరద పరిస్థితి నేపథ్యంలో ఢిల్లీ పర్యటనను గవర్నర్ రద్దు చేసుకున్నారు. భద్రాచలం, చుట్టుపక్కల ప్రాంతాలలో వరద బాధిత ప్రజల దుస్థితిని చూసి చలించి న్యూఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్న తమిళిసై సౌందరరాజన్.. శనివారం రాత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కి ఆదివారం ఉదయం మణుగూరు చేరుకోనున్నారు. షెల్టర్ క్యాంపులు, ఇతర వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వైద్య, ఇతర సహాయక చర్యలను అందించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ), ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ బృందాలను కూడా గవర్నర్ ఆదేశించారు. అయితే వరద ప్రభావిత ప్రాంతాల్లో షెల్టర్ క్యాంపులను సందర్శించి, ప్రజలతో గవర్నర్ మమేకమవనున్నారు. ఐఆర్‌సీఎస్, ఇతర దాతృత్వ సంస్థలు, వ్యక్తుల నుండి సహాయ సామాగ్రిని సమీకరించనున్న గవర్నర్%ా% ప్రజలు, ఇతర సంస్థలను ఉదారంగా విరాళాలు ఇవ్వడం, సహాయక చర్యలు చేపట్టడం అవసరమైన వారికి మానవతా సహాయం అందించడం ద్వారా వరద బాధిత ప్రజలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఇరువురి పర్యటనపై సర్వత్రా చర్చ మొదలైంది. ఒకే రోజు పర్యతించడంలో రాజకీయ వ్యూహమా లేక కాకతాళీయమా అని రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

## శ్రీరాంగసాగర్‌కు తగ్గిన వరద ఉధృతి

**గేట్‌ఉ మూసేసిన అధికారులు**
**పలు మండలాల్లో తీవ్రంగా పంటలు నష్టం**

నిజామాబాద్,జూలై16: జిల్లాలోని శ్రీరాంసాగర్ కు వరద ఉధృతి తగ్గుముఖం పడుతోంది. ఇన్ ఫ్లో తగ్గడంతో అధికారులు గేట్లు మూసివేశారు. 9 గేట్ల ద్వారా దిగువకు 81,434 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇన్ ఫ్లో 1,01,760 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1087.9 అడుగులుగా ఉంది. జూన్ 1 నుండి ప్రాజెక్టులోకి 139 టీఎంసీల వరద వచ్చిందని అధికారులు వెల్లడించారు. మరోవైపు.. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకి కూడా వరద తగ్గుముఖం పడుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 679.500 అడుగులుగా ఉంది. ఇన్ ఎ÷-లో 12354 క్యూసెక్కులు ఉంటే ఔట్ ఎ÷-లో 16815 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టుకు సంబంధించి 16 గేట్లను అధికారులు తెరిచి నీటిని కిందకు వదిలారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 83 టీఎంసీల నీటిని దిగువ గోదావరిలోకి వదిలారు. 2006 తర్వాత వచ్చిన అతిపెద్ద వరదగా భావిస్తున్న గోదావరి ఉధృతి శుక్రవారం రాత్రి 70.7 అడుగులకు చేరుకుంది. మరో 0.3 అడుగు మేర పెరిగి , తగ్గుముఖం పడుతుందన్న సీడబ్ల్యూసీ ఆఫీసర్ల నివేదికతో మన్యం కుదుటపడింది. ఎగువన వాజేడు, వెంకటాపురం, మేడిగడ్డల వద్ద వరద తగ్గుముఖం పట్టడంతో ఆఫీసర్లు కూడా ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద గోదావరి కరకట్టను తాకుతూ ప్రవహిస్తుండడం, మట్టికట్ట ఇరవై ఏండ్ల కిందిది కావడంతో కలెక్టర్? కట్ట ప్రాంతాల్లో ఉండే వారిని స్వయంగా ఖాళీ చేయించారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో పంటలు నీట మునిగాయి. నిజామాబాద్ జిల్లాలో 59,342 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. వరి, సోయా, మొక్కజొన్న, పత్తి, కూరగాయలు నీటి పాలయ్యాయి. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. రెంజల్, నవీపేట, నందిపేట మండలాల్లో పంట నష్టం జరిగింది. ఆర్మూర్, బాల్కొండ, మెండోరా మండలాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది.

## హరితహారానికి యువత ముందుకు రావాల

**పట్టణాల్లో మొక్కలు నాటేలు చర్యలు**

సిద్దిపేట,జూలై16: హరితహారం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మొక్కలను సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని పట్టణాల్లో మొత్తం రెండు లక్షల మొక్కలను నాటాలని లక్ష్యం నిర్దేశించుకొన్నారు. నాటే మొక్కలు బతికేలా ఆయా పురపాలకాల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ యువకులు



పర్యావరణాన్ని కాపాడేందుకు మంచి మొక్కలను నాటే చర్యలు చేపట్టడం గర్వించదగిన విషయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామాల్లోని యువకులు హరితహారం కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంట్లో మొక్కలను నాటాలని సూచించారు.మొక్కలు నాటి వదిలేయ కుండా ఈ సారైనా వాటిని సంరక్షించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లోని రైతులకు టేకు మొక్కలు పంపిణీ చేసి, వాటిని పొలాల గట్లపై నాటే విధంగా ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో అధికారులు అన్నారు. హరితహారంలో భాగంగా అటవీరేంజ్ పరిధి అటవీ ప్రాంతంలో మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. శాఖలవారీగా టార్గెట్, నాటబోయే మొక్కల సంరక్షణ, వివిధ నర్సరీలవారీగా మొక్కల వివరాల గురించి మండల అధికారులతో చర్చించారు. రానున్న హరితహారంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యధాతథంగా ఎంసెట్

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం సెషన్ 9 గంటలకు, మధ్యాహ్నం సెషన్ 3 గంటలకు ప్రారంభం కానుంది. ఇంజినీరింగ్ ఎంట్రెన్స్‌కు 1,72,241 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందుకోసం తెలంగాణలో 89, ఏపీలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కన్వీనర్ పేర్కొన్నారు. ప్రతి సెషన్‌లో దాదాపు 29 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు స్పష్టం చేశారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఈ నెల 14, 15 తేదీల్లో జరగాల్సిన ఎంసెట్ అగ్రికల్చర్, మెడికల్ పరీక్షలను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# వరద పరిస్థితులు ఎదుర్కోవడంలో విఫలం

**ప్రజలు కష్టాల్లో ఉంటే జాతీయ రాజకీయాలపై చర్చా**
**11లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది**
**వెంటనే నివేదికలు తయారు చేసి కేంద్రానికి పంపాలి**
**వరద సాయంగా కేంద్రం తక్షణం 2వేల కోట్లు అందించాలి**
**న్యాయవాదులు కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలవాలి**
**లీగల్‌సెల్ సమావేశంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,జూలై16: వరద పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే..కేసీఆరే జాతీయ రాజకీయాలపై మంతనాలు జరుపుతున్నారని మండిపడ్డారు.

వరద ముంపుతో కాళేశ్వరం అతలాకుతలం అయిందన్నారు. రీడిజైన్ పేరుతో కాళేశ్వరంలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపించారు. నిర్మాణ లోపం వల్లే కాళేశ్వరం పంప్‌హౌస్‌లోకి నీరు పోతుందన్నారు. వరదల వల్ల 11 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని చెప్పారు. గోదావరిలో ఇసుక దోపిడీ జరగకుంటే..ఇంత వరద వచ్చేది కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు పక్కదారిపట్టించేందుకే జాతీయ రాజకీయాలపై చర్చ జరుగుతుందన్నారు. వరద నష్టంపై తక్షణమే ప్రభుత్వం సమీక్షించి..కేంద్రానికి పంపాలన్నారు. కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.2 వేల కోట్లు సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ లీగల్ టీం పటిష్టంగా ఉండాలని, ప్రతి కోర్టు పరిధిలోనూ పార్టీ వ్యవస్థ ఏర్పాటు కావాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ తరపున పోరాటాలు చేసే సమయాల్లో వారికి న్యాయవాదులు అండగా ఉండాలని సూచించారు.

నాయకులు ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తున్నప్పుడు పాలకులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటారని, ఆ సమయాల్లో గట్టిగా ఎదుర్కోవాలని చెప్పారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయస్థానాల పరిధిలో ఉండే పదవులు ఇప్పుడు కష్టపడ్డ వాళ్లకు లభిస్తాయని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడితే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ లీగల్ సెల్ గట్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకూ చాలా కేసుల్లో కాంగ్రెస్ లీగల్ టీమ్ బాగా పని చేసిందని, ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మరింత గట్టిగా పని చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సమావేశం చైర్మన్ దామోదర్ రెడ్డి అధ్యక్షతన గాంధీభవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇన్ చార్జ్ మాణికం ఠాగూర్, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ, ఏఐసీసీ కార్యదర్శులు బోసు రాజు, చిన్నారెడ్డి హాజరయ్యారు.

# ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాల

## ఇక విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు
## అసంక్రమిత వ్యాధుల స్క్రీన్ చేసిన ఏకైక రాష్ట్రం మనదే
## వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జూలై16: ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉండే ఏకైక రాష్ట్రం మన తెలంగాణ కాబోతున్నదని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఎంబీబీఎస్, పీజీ సీట్లను పెద్ద సంఖ్యలో పెంచుతున్నట్లు చెప్పారు. చైనా, ఉక్రెయిన్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే వైద్య విద్య చదివేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. దేశంలో పెద్ద మొత్తంలో అసంక్రమిత వ్యాధులు ఎన్‌సీడీ స్క్రీనింగ్ చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. ఇప్పటివరకూ 1.34 కోట్ల మందికి స్క్రీనింగ్ పూర్తి చేసి, దాదాపు 6 లక్షల షుగర్ పేషెంట్లను గుర్తించామన్నారు. వారందరికీ చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. బీపీ, షుగర్‌లాంటి అసంక్రమిత వ్యాధుల నివారణకు తెలంగాణ సర్కారు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఐడియా క్లినిక్స్ డాక్టర్ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో సోమాజిగూడ పార్క్ హోటల్‌లో శనివారం నిర్వహించిన డయాబెటిక్, ఎండో క్రైనాలజి రీసెర్చ్ అప్డేట్ -2022 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఇలాంటి సదస్సులద్వారా ఎన్నో అనేక కొత్త విషయాలు తెలుసుకునేందుకు, ఒకరి నుంచి మరొకరు అనుభవాలు పంచుకునేందుకు మంచి అవకాశముంటుందన్నారు. చికిత్సలో వస్తున్న నూతన మార్పులు, టెక్నాలజీలు తెలుసుకోవచ్చని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. చికిత్సా విధానంలో రోజురోజుకూ అనేక మార్పులు వస్తున్నాయని, అనేక పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆ ఫలితాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉంటే ప్రజలకు అధునాతనమైన వైద్య సేవలు అందించడం సాధ్యమవు తుందని తెలిపారు. మారిన జీవన శైలి, ఆహార అలవాట్లు, చెడు అలవాట్ల కారణంగా చిన్న వయస్సులోనే రోగాలు వస్తున్నాయని, బీపీ, షుగర్‌లాంటి అసంక్రమిత వ్యాధులు వస్తున్నాయన్నారు. దీన్ని నియంత్రిం చేలా సీఎం కేసీఆర్ ఇప్పటి వరకూ ఉన్న మూడంచెల అరోగ్య వ్యవస్థను ఐదంచెల వ్యవస్థగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఐదు మెడికల్ కాలేజీలుంటే ఇప్పుడు ఆ సంఖ్యను 33 కి పెంచుకుంటున్నామని తెలిపారు. అసంక్రమిత వ్యాధులపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు అవసరమైన మందులు అందిస్తున్నామని చెప్పారు. అవగాహన కల్పించడంతో పాటు ఎర్లీ స్క్రీనింగ్, ఎర్లీ




ట్రీటింగ్ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్ నియంత్రణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని వెల్లడించారు. ప్రభుత్వమే పూర్తి ఉచితంగా మందుల కిట్స్ ఇస్తున్నదని చెప్పారు. ఏ మందులు ఎలా వేసుకోవాలో ఆ కిట్ లో స్పష్టంగా రాసి ఉంటుందని వివరించారు. మందులు ఇచ్చినా కొందరు అవగాహన లేక వాడడం లేదని, వారికి ఆశా కార్యకర్తలు కౌన్సిలింగ్ ఇచ్చి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూస్తారన్నారు. 33 జిల్లాల్లో టీ డయాగ్నొస్టిక్స్ ద్వారా 57 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. 259 బస్తీ దవాఖానల ద్వారా పట్టణాల్లో ప్రజలకు వైద్యం చేరువైందన్నారు. వీటి సంఖ్యను త్వరలో 390కి పెంచుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సబ్ సెంటర్లు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తున్నాయన్నారు. ఇలా ప్రభుత్వం అనేక రకాలుగా ఎన్‌సీడీ వ్యాధులను గుర్తించి నియంత్రించే కార్యక్రమం అమలు చేస్తున్నదని తెలిపారు. ములుగు, సిరిసిల్లలో హెల్త్ ప్రొ÷ల్ పైలెట్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రారంభించిందని, త్వరలో రాష్ట్రమంతటా విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడకలాంటివి అలవాటు చేసుకోవాలని, బాడీ మాస్ ఇండెక్స్ పరిమితిలో ఉండేలా చూసుకోవాలన్నారు. అధిక బరువు తగ్గించుకోవాలని సూచించారు. ఏటా కొన్ని ప్రాథమిక పరీక్షలు చేయించుకోవాలని, మందులు వాడాలన్నారు. జబ్బులు వచ్చిన తర్వాత చికిత్స చేయడమే కాకుండా, రాకుండా ఉండేలా చేసే అవగాహన కార్యక్రమాలు, ఉచిత పరీక్షల నిర్వహణ క్యాంపులు ఏర్పాటు చేయాలని సదస్సు నిర్వాహకులను కోరారు.

## దళిత బంద్ పై లొల్లి, జాతీయ రహదారిపై రాస్తారోకో

**ఎల్కతుర్తి జూలై 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని పెంచల పేట



గ్రామంలో దళిత బంధు ప్రతి ఒక్క దళితులకు రావాలని జాతీయ రహదారిపై రాస్తారోకో చేసినారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సతీష్ బాబు ఎలక్షన్లు వచ్చినప్పుడు తప్ప ఇప్పటివరకు పెంచికల్ పేట గ్రామంలో అడుగు పెట్టలేదని దళిత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఉన్న వారికే దళిత బందు పేర్లు నమోదు చేసుకుంటున్నారని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై ఎల్కతుర్తి ఎంపీడీవో ఆఫీస్ లో, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న లకు వినతి పత్రం సమర్పించారు.

## టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాళ్లపల్లి మల్లేష్



**రఘునాథపల్లి జూలై 16 (ప్రజామంటలు):** హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రఘునాథపల్లి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మల్లేష్ ను టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా నియమించి నియామక పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చేతుల మీదుగా మల్లేష్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ముసిపాట్ల విజయ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, నియోజకవర్గ సోషల్ మీడియా మహిళ ఇంచార్జ్ తిప్పారపు రమ్య, ఎంపీటీసీ నాగరాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నర్రా అశోక్, ఇబ్రహీంపుర్ గ్రామ అధ్యక్షులు గన్నోజు మధు, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి జోగు శ్రీకాంత్, ఇబ్రహీంపుర్ యూత్ అధ్యక్షులు ప్రేమ్, చట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ గుడిని ఆధునీకరించండి

**ఎల్కతుర్తి జూలై 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి గ్రామ ప్రజలు ఆషాడమాసంలో



గ్రామంలోని ప్రతి ఒక్కరూ కనకదుర్గమ్మ గుడి ని దర్శించుకోవడం జరుగుతుంది. ఆలయం చిన్నగా ఉంది. ఎలాంటి మరమ్మతులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పెద్దలు, అధికారులు పెద్ద మనసుతో ఆలయాన్ని మరమ్మతు చేయించాలని, ఆధునీకరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్ట్ జమీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చేర్మెన్లు

**జగిత్యాల జూలై 16 (ప్రజామంటలు):** విధి నిర్వహణం లో ప్రమాదవశాత్తు



మృతి చెందిన ఎన్ టివి జమీర్ ఇంటికి కాంగ్రెస్ నాయకులతో వెళ్లి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి కుటుంబానికి రూ. 50,000 నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం, జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, కండ్లపెల్లి దుర్గయ్య, సిరాజోద్దీన్ మన్సూర్, పోతునుక మహేష్, జుల్ఫికర్ హైమ్మద్, నేహల్, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీ

ఒకరి పరిస్థితి విషమం

**కోహెడ జూలై 16 ( ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగలపల్లి గ్రామంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు "ఢీ". ఇద్దరికీ గాయాలు, ప్రమాదంలో తీగల కుంటపల్లి గ్రామానికి చెందిన బసవరాజు సతీష్ కుమార్ (35) కి తీవ్ర గాయలు, పరిస్థితి విషమం. మరొకరు కొత్తూరు సతీష్ కు స్వల్పగాయాలు. అనంతరం ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఉద్యోగం పేరుతో మోసం

**హన్మకొండ జూలై 17 (ప్రజామంటలు):** జిల్లాకు చెందిన జయంత్ బీటెక్ నిరుద్యోగి ఉద్యోగం పేరుతో మోసపోయాడు. మే 4న జయంత్ మెయిల్ కు సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందంటూ ఆఫర్ లెటర్ అందింది. మరుసటి రోజు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి కంపెనీ తరపున మాట్లాడుతున్నానని, ఉద్యోగం కోసం ముందు రూ.30 వేలు డిపాజిట్ చేయమనగా దీంతో జయంత్ తండ్రి రూ. 20 వేలు, జయంత్ రూ. 10 వేలు ఆన్లైన్లో గుర్తు తెలియని వ్యక్తి ఖాతా లోకి బదిలీ చేశారు. ఉద్యోగం రాకపోవడంతో ఆగంతకుడి చరవాణి ఫోన్ పని చేయక పోవడంతో హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## కేయూ ఫార్మసీకి జాతీయస్థాయి 44వ ర్యాంకు

హన్మకొండ జులై 17 (ప్రజామంటలు): ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ (ఎన్ఆర్ఎఫ్) 2022లో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలకు జాతీయ స్థాయిలో 44వ స్థానం లభించింది. ఈ మేరకు కేయూ రిజిస్ట్రార్ వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. పరిశోధన, అకాడమిక్ పురోగతి, టీచింగ్ లెర్నింగ్ లాంటి శాల ఆధారంగా ర్యాంకింగ్ ఇస్తారు. గతంలో ఈ కళాశాలకు 48వ ర్యాంకు రాగా 44కి పెరిగింది.

# దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర సర్కార్ ఎన్నో పథకాలు

బీజేపీ నేత కావ్య కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ జూలై 16 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఉద్యోగాల్లో వీరికి 3 నుంచి 4 శాతం రిజర్వేషన్లను కూడ కేంద్రం పెంచిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సతీమణి కావ్యరెడ్డి అన్నారు. శనివారం వారాసిగూడ మధురానగర్ లోని రాఘవ గార్డెన్ లో నిర్వహించిన సికింద్రాబాద్ సెగ్మెంట్ పరిధిలోని దివ్యాంగులకు పలు పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దేశంలోని రైల్వే స్టేషన్లు, ఏయిర్ పోర్టులు తదితర ప్రదేశాల్లో దివ్యాంగులకు పలు సదుపాయాలను కేంద్రం కల్పించిందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వానికి ఈసందర్భంగా కావ్యరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దాదాపు 200 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్ వాహనాలు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, తదితర పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిటీ మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండ కార్తీకరెడ్డి, సికింద్రాబాద్ మహంకాళి బీజేపీ ప్రెసిడెంట్ శ్యాం సుందర్ గౌడ్, జనరల్ సెక్రటరీ మేకల సారంగ పాణి, సీనియర్ పార్టీ నాయకులు బండపెల్లి సతీష్, కనకట్ల హరి, మేకల హర్షకిరణ్, మేకల కీర్తి, ప్రభు గుప్తా,



నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కన్నాభిరామ్, గణేష్ ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్, రామ వర్మ శ్రీధర్ రావు, పోచయ్య యాదవ్, సాయి దత్త శివాజీ వెంకటేష్ గౌడ్, మామిడి నాగేష్, ఈఎల్ ప్రతాప్, వికలాంగుల సంస్థ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, అలంకి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జమీర్‌కు ప్రెస్ క్లబ్, సురక్ష సమితి నివాళి

**జగిత్యాల జూలై 16 (ప్రజామంటలు):** జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్ చౌరస్తాలో దివంగత జర్నలిస్ట్ జమీర్ కు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో సంతాప కార్యక్రమం నిర్వహించి జమీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎండి ఇమ్రాన్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, గూడ మల్లారెడ్డి, కార్యవర్గం, ఎలక్ట్రానిక్ మీడియా జగిత్యాల నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా సత్యం, వంశీరావు మరియు కార్యవర్గం, సంఘ సభ్యులు తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొని నివాళులర్పించారు.

**భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో....**

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన జర్నలిస్ట్ జమీర్ మృతికి సంతాపంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.సి.ఎస్. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథమ్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ నగేష్, కుంటాల కిషన్, వేముల దేవరాజం, కొత్తాకొండ బాలయ్య, ఎండీ కుర్షిద్ భాయ్, అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఎం.డీ. శమియుద్దిన్, తుణికి అంజన్న, గాదాసు భూమయ్య, వేముల పోచామల్లు, గంద్ర ప్రవీణ్ రావు, సిరిపురం గంగారాం, రయలింగం, శీలం గంగారాం, వనమాల సత్యనారాయణ,







నారేందుల శ్రీనివాస్, రాపర్తి రవి, మాజీ కౌన్సిలర్ బందారి మల్లికార్జున్, బోగ దేవయ్య, మ్యాన సుధాకర్ పాల్గొన్నారు.

# రోళ్ల వాగు కట్ట పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ

**బీర్పూర్ జూలై 16 (ప్రజామంటలు):** బీర్ పూర్ మండల రోళ్ల వాగు ప్రాజెక్టు పాత కట్ట భారీ వర్షాలకు తెగిపోగా శనివారం రోళ్ల వాగు పాత కట్టను ఎమ్మెల్సీ ఎల్. రమణ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సాధారణం కంటే అధిక వర్షపాతం పడ్డదని, వ్యవసాయ రంగం మళ్ళీ పుంజుకునే విధంగా ఇద్దరం కలిసి చర్యలు చేపడతాం అని, వర్షపాతం వరుసగా 2017 జూలై నెలలో 709 ఎం.ఎం. 2018 జూలై నెలలో 1349 ఎం.ఎం. 2019 జూలై నెలలో 1491 ఎం.ఎం. 2020 జూలై నెలలో 1351 ఎం.ఎం. 2021 జూలై నెలలో 2700 ఎం.ఎం. 2022 జూలై నెలలో 15 రోజుల్లోనే 3562 ఎం ఎం వర్షం పడటం విపత్తుకు కారణం అని అన్నారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి ముందస్తు హెచ్చరికలు జారీ చేయటం వల్ల ప్రాణ నష్టం తప్పిందని, జగిత్యాల విలేకరి జమీర్ మరణం దురదృష్టకరం అని, మంత్రి సైతం జరిగిన నష్ట అంచనా వేయాలి అని, అధికారులను ఆదేశించారు. తాను ఎమ్మెల్సీ రమణ ముఖ్యమంత్రి, కవిత, కేటీఆర్ దృష్టికి విషయం తీసుకెళ్తామని, రోళ్ల వాగు పాతకట్ట, అరగుండలు కట్ట, రహదారులు, స్తంబాలు, మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు కొట్టుకు పోయాయి అని చాలా నష్టం సంభవించినది అని, ప్రతి పక్ష నాయకులు ఎవరైన విషయాన్ని గ్రహించి ప్రభుత్వానికి సహకారం అందించాలి అని,ఇప్పుడు విమర్శలు తగవని, సమస్య ఏదైనా నష్టాన్ని నివారణకు కృషి చేస్తాం అని అన్నారు. కొందరు పసల్ భీమా గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని పసల్ భీమా కాంగ్రెస్ అధికారంలో ఉన్న వారి రాజస్థాన్ లో బీజేపీ వారి అధికారం లో ఉన్న గుజరాత్ లో అమలు చేస్తున్నారా?.. పసల్ భీమా ద్వారా ఎంత మంది రైతులకు లబ్ది చేకూరుతుందో? ప్రతి పక్షాలు చెప్పాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ లో 57 వేల కోట్ల రైతుబందు నియోజక వర్గం లో 2 వేల మంది 16 కోట్ల రైతు భీమా ఇప్పటికే అందజేశామని అన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... భారీ వర్షాలకు ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకొని అప్రమత్తం చేయటం శుభ పరిణామం



అని,రోళ్ళ వాగు పాత కట్ట చూడడం జరిగింది అని,...బీర్ పూర్,ధర్మ పురిలకు వ్యవసాయ సాగు నీరు కోసం ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగింది అని, సోమవారం ఎమ్మెల్యే, మంత్రి తో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి విషయం తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడీసీసీ జిల్లా మెంబెర్ రామచందర్ రావు, జిల్లా రైతు బందు మెంబెర్ కొలుముల రమణ, ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సర్పంచుల ఫోరం మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శంకర్, రైతు బందు మండల కన్వీనర్ రాజేశం, డిఈ చెక్రు నాయక్, సర్పంచులు, ఎంపిటిసి లు, ఉప సర్పంచ్ లు, మండల పార్టీ నాయకులు, యూత్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధిపై ప్రభుత్వం చిన్న చూపు

**వరంగల్ జూలై 16 (ప్రజామంటలు):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన వరంగల్ పట్టణంలోని ముంపు ప్రాంతాలను జాతీయ బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ దాసు సురేశ్ సందర్శించి స్థానికుల ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. వరద బాధిత ప్రాంతాలైనటువంటి సాకరాశి కుంట, ఎస్ఆర్ఆర్ తోట, బి ఆర్ నగర్, సిఆర్ నగర్ కురుమవాడ సంతోషిమాత టెంపుల్ తదితర ప్రాంతాలలో నెలకొని ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. వర్షాభావం వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు. తదనంతరం పోచమ్మ మైదాన్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి 2016 లో అసెంబ్లీ సాక్షిగా గ్రేటర్ వరంగల్ అభివృద్ధి కోసం సంవత్సరానికి 300 కోట్ల రూపాయలను కేటాయిస్తానని చెప్పి ఆరు సంవత్సరాలు గడిచినా నిధులు విడుదల కాక అభివృద్ధి కుంటుపడిందన్నారు. తరుచూ వరంగల్లో వరదలకు కారణమవుతున్న బొంది వాగు నాలాను 150 ఫీట్లు విస్తరించి వరదలు రాకుండా పక్కా నిర్మాణం చేయడానికై ముఖ్యమంత్రి స్వయంగా రివ్యూ చేసి 77 కోట్ల రూపాయలు అవసరమని తెలుసుకొని అందుకు సంబంధించిన జీ.వో. ను ఫిబ్రవరి 3, 2022 లో విడుదల చేసినా నిధులు మాత్రం విడుదల చేయకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి విధంగా వెంటనే మంజూరు చేయాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుట్టి శ్యామ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ అయూబ్, బీఎస్పీ పార్టీ వరంగల్ ఈస్ట్ ఇంచార్జి జన్ను భరత్, తల్లి తెలంగాణ ఫౌండేషన్ అధ్యక్షులు ఆడెపు నగేష్, బీజేపీ యువ నాయకులు మాదాసు రాజు, ఊరుగొండ శివ, బీసీ నాయకులు మినుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు అరెస్ట్

**ఇబ్రహీంపట్నం జూలై 16 (ప్రజామంటలు):** మండలం లోని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు వేములకుర్తిలో పర్యటనలో భాగంగా నిరసన వ్యక్తం చేయడానికి గోధూర్ గ్రామంలో ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు బట్టు జకరయ్య, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బైన మహేష్, మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, ఉపాధ్యక్షులు వై. బాలు, కార్యదర్శి సతీష్, రంజిత్, తదితరులను అరెస్ట్ చేయడం జరిగినది.






హరిత హారం కార్యక్రమంలో భాగంగా జనగామ 19 వార్డు కృష్ణ కళామందిర్ రోడ్‌లో ఇల్లు ఇల్లు తిరిగి ప్రతి ఇంటికి పూలు, పండ్లు, నీడ నిచ్చే మొక్కల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పోకల జమున. పాల్గొన్న కౌన్సిలర్ బండ పద్మ, బిక్షపతి, మెప్మా ఆర్.పి. లు, సిబ్బంది.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ధర్మపురి జులై 16 (ప్రజామంటలు):** ధర్మపురి లో గోదావరి ఉధృతి వల్ల



నష్టపోయిన కుటుంబాలకు ఉడత భక్తిగా జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేడు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇప్పటివరకు నష్టపోయిన కుటుంబాల కు ఇంత వరకు ఎంత మేర నష్టపోయారని ఏ అధికారి కూడా నష్టపోయిన కుటుంబం ఇంటికి వచ్చి రాస్కొని వెళ్లక పోవడం నిజంగా దౌర్భాగ్యం అని వాపోయారు. తక్షణమే బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగన భట్ల దినేష్, వేముల రాజేష్, చిల్ముల లక్ష్మణ్, శైలేందర్ రెడ్డి, సీపతి సత్యనారాయణ, రఫియొద్దిన్, అయ్యోరి మహేష్, ముతినేని మల్లేష్, మొగిలి, మహేందర్, అప్పం తిరుపతి భరత్, రాజు, నగేష్, తదితులున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి

**జగిత్యాల జూలై 16 (ప్రజామంటలు):** కార్యాలయ సమావేశ మందిరం యందు వార్డు అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు అధికారులతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టవలసిన పనులపై సమీక్ష



నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... బారి వర్షాలలో సిబ్బంది అందరూ పట్టణములో విధులు చాలా బాగా నిర్వహించారని అభినందించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన దృష్ట్యా పట్టణములో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మస్కిటో స్ప్రే, ఫాగింగ్ చేపట్టాలని, నీరు నిలిచిన ప్రదేశములలో ఆయిల్ బాల్స్ వేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో వార్డు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఆదివారము పది గంటలకు పది నిమిశములు మన కొసం మనం చేపట్టాలని డ్రై డే పాటించాలని ప్రజలకు ఇట్టి దాని పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే హరిత హారంలో భాగముగా వార్డులలో వార్డు అధికారులు విరివిగా మొక్కలు నాటించాలని తెలిపారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉంటూ వార్డులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, నిరంతరం వార్డులలో పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులు చేపట్టాలని, హరితాహారం లో భాగముగా ప్రణాళిక రూపొందించి మొక్కలు 100 శాతం నాటించాలని తెలిపారు. ఇట్టి సమావేశములో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎ.ఈ. శరణ్ తేజ, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలం లోని మెడికల్ షాప్ సీజ్


**తరిగొప్పుల జులై 16 (ప్రజామంటలు):** శ్రీనివాస మెడికల్ జనరల్ స్టోర్ షాప్ మందుల చీటీ లేకుండా యాంటీ బయాటిక్ మందులు ఇచ్చినందుకు సీజ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా డ్రగ్స్ నియంత్ర ఇన్స్పెక్టర్ రష్మీ మాట్లాడుతూ.... ఏం శ్రీనివాస్, గ్రామం వీణవంక, జిల్లా



కరీంనగర్ కు చెందిన వారు ఫిర్యాదు మేరకు ఈ నెల 2వ తేదీన తనిఖీ చేశారు. రసీదు లేకుండా యాంటీబయాటిక్ మందులు గుర్తించి ఆ నివేదిక ను ఉన్నత అదికరులకు అందించగా వారు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం శ్రీనివాస మెడికల్ జనరల్ స్టోర్ షాప్ ను సీజ్ చేసినారు.

## వీఆర్ ఏ లకు కనీస పే స్కేల్ ఇవ్వాలని జూలై 23 నుండి సమ్మె నోటీసు

**కరీంనగర్ జూలై 17 ( ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లాలో వివిధ మండలాల్లో పని చేస్తున్న వి.ఆర్.ఏ. లు వారికి కేటాయించిన గ్రామాల్లో



మాత్రమే పని చేస్తామని, తహశీల్దార్, డి ఆర్ ఓ మరియు కలెక్టరేట్ ఆఫీస్ లలో అటెండర్లు, డ్రైవర్లు, వాచమెన్ డ్యూటీలు చేయమని, మాకు కేటాయించిన గ్రామాల్లో మాత్రమే పని చేస్తామని మరియు అర్హత గల వారిని రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారని, పే స్కేల్ ఇవ్వడం లేదని తెలుపుతూ ఈ నెల 23 వ తేదీ నుండి సమ్మెకు దిగుతామని కొత్తపల్లి మండల వి.ఆర్.ఏ. ల సంఘం అధ్యక్షుడు శెట్టి రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు నలువాల మల్లేశం, చెట్టి రవి, నలువాల సాయికిషోర్, శ్రీరాం చందన, గాండ్ల నవీన్, భాగ్యలక్ష్మి, మాధవి, శరత్ పాల్గొన్నారు.

## మురికిగా వస్తున్న మిషన్ భగీరథ నీరు

**తరిగొప్పుల జులై 16 (ప్రజామంటలు):** మహత్తరమైన మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీరు విడుదల చేస్తున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలంతా మిషన్ భగీరథ నీరు త్రాగాలని తెలిపారు. కానీ మండల కేంద్రంలోని 4, 5, 6 వార్డులలో శనివారం 30 నిమిషాల పాటు వచ్చిన నీరు అంతా మురికి నీరుగా వస్తుందని ప్రజలు ఎవరికి తెలుపాలో తెలియక వాపోతున్నారు.



## మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో బీజేపీకి వ్యతిరేకంగా దీక్షలు

**భీమదేవరపల్లి జూలై 16 (ప్రజామంటలు):** మహాజన సోషలిస్ట్ పార్టీ అధినాయకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు



చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంద రాజు మాదిగ మాట్లాడుతూ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చాక వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 8 ఏళ్లయిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిలు ప్రవేశ పెట్టలేదని అన్నారు. బిల్లు ప్రవేశపెట్టాలని గత పార్లమెంట్ సమావేశాల్లో మందకృష్ణ మాదిగ ఢిల్లీలో దీక్షలు చేసినా పట్టించుకోలేదని అన్నారు. శనివారం భీమదేవరపల్లి మండలంలో జూలై 17 న జరిగే కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలు దహనం చేయాలని, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపాలని అన్నారు. జూలై 20 నుండి ఆగస్టు 12 వరకు ఈ దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ బండారి సురేందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, శనగరపు రవీందర్, పార్నందుల సురేష్, ఐలపాక స్వామి, సుంచు రమేష్, బొల్లంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల తరలింపు యోచనను ఆపివేయాలి

**బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్**

**గొల్లపల్లి జూలై 16 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల కేంద్రంలో విలేకరులతో బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ మాట్లాడుతూ.... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అద్దె భవనంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గోడ కూలి విద్యార్థుల పాలిట శాపంగా మారి గొల్లపెల్లి మండలం నుండి పాఠశాలను ఇతర ప్రాంతాలకు తరలించే యోచనలో ఉన్న అధికారులు అట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గొల్లపెల్లి మండలములోనే విద్యార్థులకు సౌకర్యంగా ఉండే చోటుకు మార్చాలని బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సంక్షేమ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో సొంత భవనం లేక అద్దె భవనాల్లో కొనసాగుతుందంటే రాష్ట్రమంతటా పేద విద్యార్థుల సంక్షేమం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. 2016 లో పాఠశాల మంజూరు అయి తరగతులు నిర్వహిస్తున్నప్పటికి సొంత భవనం లేకపోవడం సొంత శాఖ నిర్వహిస్తున్న మంత్రి గారి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. 2017 లో పాఠశాల పక్క భవన నిర్మాణానికి సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 735 లో ఏడు ఎకరాల స్థలం కేటాయింపు జరిగినప్పటికీ సర్వే నెంబర్ చుట్టూ ఉన్న భూకబ్జాదారులు ఆక్రమించడం వలన హద్దుల చూపించలేక పోవడంతో భవన నిర్మాణం ఆగిపోయిందని అన్నారు. ఈ విద్య సంవత్సరం నుండి కొత్తగా ఇంటర్మీడియట్ తరగతులు కూడా నిర్వహించాలని అధికారుల నుండి ఆదేశాలు వచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన పాఠశాల తరిలిపోతే ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు ఎక్కడ నష్టపోతామో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మండలంలోనే అన్ని వసతులతో కూడిన అద్దె భవనాన్ని తీసుకోని తాత్కాలికంగా తరగతులు నిర్వహించలని అధికారులను కోరారు. అంతేకాకుండా కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని త్వరితగతిన వెలికితీసి పక్కా భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## సాయి శృతి పుట్టిన రోజు 25 వేల మొక్కలు బహుమానం

**లింగాల ఘనపురం జూలై 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం మాజీ ఎంపీపీ బోయిని శిరీష రాజు పెద్ద పాప సాయి శృతి పుట్టిన రోజు శనివారం పటేల్ గూడెం గ్రామ పంచాయతీ కి నూతనంగా నిర్మస్తున్న బి.టి. రోడ్ కు ఇరుపక్కల 25 వేల మొక్కలు బహుమతి గా ఇచ్చి నాటారు. కలుషితమైన గాలి ద్వారా మానవులకు ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని. స్వచ్ఛమైన గాలిని అందిస్తూ కాపాడాలని తన పాప పుట్టిన రోజే మొక్కలు నాటాలనే మంచి సంకల్పం, ఎంపీ సంతోష్ రావు ఇచ్చిన పిలుపుమేరకు కేసీఆర్ మాటలకు ఇన్స్పిరేషన్ గా తీసుకొని కూతురు పుట్టిన రోజు కార్యక్రమం నిర్వహించారు.





నల్ల నాగార్జున, అండాలు కూతురు యశ్విక పుట్టినరోజు సందర్భంగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో జనగామ రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదానం. పాల్గొన్న వ్యవస్థాపకుడు జోగు భాస్కర్, కర్రె శేఖర్, రవి, నామాల సిద్దు గౌడ్, సాయిరాం, నరేంద్ర, రంజిత్, శంకర్ గుజ్జుల రోహిత్, నలిన్, శివ, నాని, జయ నరేష్, మను.









## అమ్మా... బైలెల్లినాదో... తల్లీ బైలెల్లినాదో...


**ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు సర్వం సిద్ధం**



**సికింద్రాబాద్ జులై 16 ( ప్రజామంటలు):** చారిత్రక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేలాది మంది తరలివచ్చే ఆదివారం నాటి లష్కర్ బోనాల జాతరకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా, ఆలయంతో పాటు పరిసరాల ప్రాంతాలను విధ్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. ఆదివారం బోనాల జాతరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ 2 వేల మంది మహిళల బోనాల ఊరేగింపులో పాల్గొననున్నారు. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్లు, ఆయా పార్టీల నాయకులు అమ్మ వారి పూజల్లో పాల్గొననున్నారు. పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో ఆదివారం లష్కర్ లో మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా జరగనుంది.







# లక్ష్యాలకు మించి హరితహారం చేపట్టాలి

**కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య**

**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తూ తెలంగాణ హరితహారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి. లోని తెలంగాణ హరితహారం, మల్టీ లేయర్ ప్లాంటేషన్, క్రీడా ప్రాంగణాలు , గ్రీన్ యాక్షన్ ప్లాన్, మనఊరు..మనబడి కార్యక్రమం ల ప్రగతి, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయని, మొక్కలు నాటేందుకు ఇదే సరైన సమయమని అధికారులందరు సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలోని దేవరుప్పుల, పాలకుర్తి, జనగామ, తరిగొప్పుల లో 6 పల్లె ప్రకృతి వనాలు స్థలం గుర్తించాల్సిన అవసరముందన్నారు. ఫారెస్ట్ అధికారులు సీడ్ బాల్స్ తయారు చేయించాలని, బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మంకీ ఫుడ్ కోర్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో 238 కిలోమీటర్లు కాలువలకు ఇరువైపులా మొక్కలను నాటింప చేయాలన్నారు. ఏ.ఈ. లతో సమీక్షించాలన్నారు. జిల్లా లోని 14 మైనింగ్ ఏరియాలలో కూడా ఒక అర ఎకరం మేర మద్ది, ఉసిరి, సీతాఫలం, రావి వంటి మొక్కలను నాటింప చేయాలన్నారు. మల్టీ లేయర్ ప్లాంటేషన్ చేపట్టి రహదారులకు ఇరువైపులా పూల మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు. గ్రీన్ యాక్షన్ ప్లాన్ క్రింద చేపడుతున్న ప్లాంటేషన్ పై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ రూ. 15 లక్షల మొక్కలకు 600 కి.మీ. రోడ్లకు మొక్కలు నాటాలని, రోడ్లు భవనాల శాఖ 4.76 లక్షల మొక్కలను త్వరితగతిన నాటాలన్నారు. క్రీడా ప్రాంగణాలకు గుర్తించిన స్థలాల్లో మంజూరు చేస్తూ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద మండలానికి 2 స్కూల్స్ లలో అన్ని సౌకర్యాలతో పూర్తి చేయాలనే లక్ష్యంతో చేపట్టగా పనులు వేగవంతంగా నడుస్తున్నాయన్నారు. సీజనల్ వ్యాధులపై త్రాగు నీటిని తప్పనిసరిగా క్లోరినేషన్



చేయించాలని, నిరంతరం పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని, నీటి నిల్వ ప్రాంతాలలో, మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. జ్వరమొస్తే వైద్యశాలకు రావాలన్నారు. ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలతో విస్తృత ప్రచారం చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పి సి.ఈ.ఓ. విజయలక్ష్మి, డి.ఆర్.డి.ఓ. పీడీ రాంరెడ్డి, నీటి పారుదల, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు, అటవీ శాఖలు అధికారులు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ గీతం పాడుతూ గిన్నీస్ బుక్ రికార్డ్‌కు ప్రయత్నం

**కరీంనగర్ జూలై 17 (ప్రజామంటలు):** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం పొందటం కోసం కరీంనగర్ నగర నివాసురాలు అయిన 'పండుగ అర్చన' మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇప్పుడు దేశం జరుపుకుంటున్న అజాదికా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని మన జాతీయ గీతం (సంపూర్ణ జనగణమన) యొక్క సంపూర్ణ గీతాలాపన 75 సార్లు, సుమారు 7 గంటల పాటు, మన నిబంధనలకు లోబడి, డబ్లుబీఆర్ వారి అనుమతి పొంది, పాడుతున్న ఈ కార్యక్రమాన్ని ఈరోజు నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పండుగ అర్చన మాట్లాడుతూ నేను మన భారతదేశ జాతీయ గీతం యొక్క మహత్యాని ప్రపంచం అంతటా తెలపాలనే ఉద్యేశంతో నేను ఈ ప్రయత్నం చేస్తున్నాను అని ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి 75 సార్లు ఐదు చరణలలో ఈ ప్రయత్నం చేయడం జరుగుతుందని వారు అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ హాజరై పండుగ అర్చన ను అభినందనలు తెలిపి




ప్రతి ఒక్కరిలో ఒక జాతీయ భావం ఉండాలనే ఉద్దేశంతో కరీంనగర్ నగరంలో అనేక చౌరస్తా లలో నిత్య జాతీయ గీత ఆలాపన మొదలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం రావాలని యువతలో కూడ దేశం కోసం ఎదైనా సాధించాలని దాని కోసం ప్రతి ఒక్క యవత ముందుకు రవలని వారు అన్నారు. ఏడు గంటల పాటు నిర్విరామంగా 'పండుగ అర్చన' చేస్తున్న కృషికి అభినందనలు తెలిపి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, సాదవేణి వినయ్, పొన్నం అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల వేతన చెల్లింపులపై కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరం

**డిటిఎఫ్ జనగామ జిల్లా శాఖ**

**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** ఉద్యోగ ఉపాధ్యాయుల వేతన చెల్లింపులు ఆలస్యం కావడం ఏమంత పెద్ద విషయం కాదని,




ఎప్పుడు చెల్లిస్తున్నామనేది కాదు వేతనాలు ఇస్తున్నామా లేదా అనేదే ముఖ్యమని ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ వాఖ్యానించడం శోచనీయమని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, వంగాల దివాకర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల వేతన చెల్లింపులు ఆలస్యం కావడం కోట్లాను కోట్ల రూపాయల ఆస్తులు, ఆదాయమున్న కేటీఆర్ లాంటి రాజకీయ నాయకులకు చిన్న విషయమే కావచ్చు, కాని ఏ ఆధారం లేని వేతన జీవులకు తట్టుకోలేని విషయమన్నారు. ప్రభుత్వం ఇకముందైనా నెల మొదటి రోజునే వేతనాలు చెల్లించాలని డిమాండు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇంతకాలమైనా పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. ప్రభుత్వం పదోన్నతులు కల్పించి, నియామకాలు చేపట్టడం ద్వారా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని, మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలన్నారు. ఈ సమావేశంలో బి.చొక్కయ్య, యండి.షరీఫ్,యం. యాదయ్య, యం. శ్రీనివాసాచారి, ఎన్. దూడయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. సోమయ్య, జి. కళావతి పాల్గొన్నారు.

## వేతనాల ఆలస్యంపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన టిపిటిఎఫ్

**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** తెలంగాణలో ఉద్యోగులకు జీతాలు ఆలస్యం కావడం పెద్ద విషయం కాదని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు వ్యాఖ్యానించడాన్ని టి పి టి ఎఫ్ జనగామ జిల్లా శాఖ ఒక ప్రకటనలో ఖండించింది. ఆ సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. లక్ష్మయ్య, ఎన్.ఎన్. రాజు మాట్లాడుతూ.... సగటు ప్రభుత్వ ఉద్యోగి నెల జీతం ద్వారానే తన కుటుంబాన్ని పోషించుకుంటాడని జీతంతోనే జీవితాన్ని గడుపుతాడని, అలాంటి ఉద్యోగులతో నెలంతా పని చేయించుకొని మరుసటి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని అలా చెల్లించకపోవడం, పరిపాలనా వైఫల్యం తప్ప మరొకటి కాదని తెలిపారు. దేశంలోనే సంపన్న రాష్ట్రం గా చెప్పుకునే తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి రాను రాను కడు దయనీయంగా మారుతుంటే దేశంలోనే అత్యధిక వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికీ పి.ఆర్.సి బాకాయిలు, 3 డిఎ లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. నిజానికి ముఖ్యమంత్రి, మంత్రుల, ఎమ్మెల్యేల వేతనాల విషయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంటే ఉద్యోగుల జీతాల విషయంలో మాత్రం వెనకబడి ఉన్న విషయం మంత్రి కి తెలియకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి వారి వైఫల్యాలను అధిగమించడానికి జీతాలు ఆలస్యాన్ని సాధారణీకరించే ఎత్తుగడలను మానుకోవాలని ప్రతినెలా ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం

**కొడిమ్యాల జులై 16 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో విజ్ డమ్, విద్యా భారతి పాఠశాల ఆవరణలో శనివారం రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవ కార్యక్రమం



ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తగా వచ్చిన ఆరెస్సెస్ జిల్లా సహ సంఘ్ చాలక్ డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... జ్ఞాన బండారం మన భారత దేశం అనీ,మన అంతటి జ్ఞానం నీ బోధించిన ఋషులు, మహా ఋషుల వల్లనే హిందూ ధర్మం నిలబడిందనీ, సనాతన హిందూ ధర్మంలో గురు స్థానం కనిపించే దేవుడుతో సమానం అనీ, హిందూ ధర్మాన్ని రక్షంచే బాధ్యత ప్రతి ఒక్క హిందువు మీద ఉంది అనీ చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరు మన దేశ స%శీ%స్కృతి, సాంప్రదాయాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ మల్యాల ఖండ బౌద్ధిక్ ప్రముక్ తిరుమలేష్, ఖండ కార్యవాహ ఇమ్మడి అనిల్, కొడిమ్యాల ఉప మండల ప్రముఖ్ మంచాల శ్రీనివాస్, స్వయం సేవకులు కంచర్ల గంగా చారి, నాంపెల్లి రాంచంద్రం, ఏనుగు ఆదిరెడ్డి, బొమ్మ సురేష్, వడ్లకొండ హనుమండ్లు, నిజాం రాజన్న, రేకులపెల్లి రవిందర్ రెడ్డి, వడ్లకొండ బుచ్చిరాములు, చెన్న దేవేందర్, కోల అనిల్, మందల గోపాల్ రెడ్డి, ఎర్రోజు శ్రీనివాస్ చారి, దీకొండ అశోక్, నాంపెల్లి శ్రీనివాస్, ఎర్రోజు శ్రీదర్, రవి, బైరి కార్తీక్, యామ రవి, ముమ్మాడి రాజమౌళి, దీకొండ సంతోష్, హిందు వాహిని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలంలో కేంద్ర బృందం పర్యటనలు

**చిగురుమామిడి జూలై 16 (ప్రజామంటలు):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు జరిగిన పని తనిఖీ చేయడానికి హెచ్ఆర్ మీనా డిప్యూటీ కార్యదర్శి వివేక్ రాజ్ ప్రాజెక్టు డైరెక్టర్ పంకజ్ శర్మ శ్రీనివాస్ జాయింట్ డైరెక్టర్ల బృందం మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేస్తూ పనుల వివరాలు కూలీలకు అందుతున్న వేతనాలు తెలుసుకున్నారు. 2015, 2016, 2017 సంవత్సారాలు రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు భూగర్భ జలాలు పెంచాలని ఉద్దేశంతో చేసిన పాండవుల గుట్ట పొట్టి గుట్టల చుట్టు చేసిన కందుకాలను పరిశీలించారు. నాటిన మొక్కలను ఊర చెరువులో మట్టి తీసిన చెరువును పరిశీలించారు. పెండెల ప్రబా తయారు చేసిన పశువుల కృత్రిమ గర్భధారణ యంత్రాన్ని పరికించి అభినందించారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల పట్ల కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం





చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినితా శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి గీకురు రవీందర్ గ్రామ సర్పంచ్ కానుగంటి భూమిరెడ్డి ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, కార్యదర్శి వై. రమణారెడ్డి, వార్డ్ సభ్యులు మెడుదుల కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపల్లి సత్యం, అగ్రికల్చర్ అధికారి అంజలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిరా ఐకెపి వివో లు రజిత, జ్యోతి, సుజాత, నిర్మల, అంగన్వాడీ టీచర్లు అంజలి, లత, పద్మ, సునంద, ఆయా చట్ల లక్ష్మి, ఆశా కార్యకర్తలు సుగుణ, లింగవ్వ, సునీత వివో అధ్యక్షులు తోట శ్రీలత, సరళ, శైనాజీ, కమల, డిఆర్డిఓ శ్రీలత అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, ఓపిడి కృష్ణస్వామి, ఎస్.బి. ఎం. రమేష్, ఎంపీడీవో నరసయ్య, ఏపీవో లక్ష్మి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com